K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-61/B, Daram Karam Road, Beside GHMC Ground, Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY
CELL:9885624336
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRNAKA

సంపుటి: 3 సంచిక: 197, పేజీలు - 09
ఆదివారం, అక్టోబర్ 15, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## తారక రాముడికి పట్టాభిషేకం
# జరిగేనా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేటీఆరే కాబోయే సీఎం 2018 ముందస్తు ఎన్నికల సమయంలో వినిపించిన మాట ఇది. తన వారసుడిగా కేటీఆర్‌ను సీఎం చేయడానికే కేసీఆర్ ముందస్తు ఎన్నికలకు వెళ్లాడని నాడు ప్రచారం జరిగింది. కానీ, ఫలితాలు వచ్చాక కేసీఆరే మళ్లీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. కొన్ని రోజుల వరకు కేటీఆర్‌కు మంత్రి పదవి కూడా ఇవ్వలేదు. 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాత కేసీఆర్ కేంద్ర రాజకీయాల్లోకి వెళ్తారని, అప్పుడు కేటీఆర్‌ను సీఎం కుర్చీపై కూర్చోబెడతారని లీకులు వచ్చాయి. కానీ, 2019 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చాయి. బీజేపీ సొంతంగానే 300లకుపైగా స్థానాలు గెలుచుకుంది. దీంతో కేటీఆర్‌ను సీఎంను చేయాలన్న కల నెరవేరలేదు.

### 2022లో మరోసారి ప్రచారం

ఇక 2022లో మరోసారి కేటీఆర్ సీఎం అవుతారని ప్రచారం జరిగింది. కేసీఆర్ క్యాబినెట్‌లోని మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఈ ప్రచారం మొదలు పెట్టారు. సభల్లో నేరుగా కాబోయే సీఎం కేటీఆర్ అని ప్రకటించారు. దీంతో 2023 ఎన్నికలకు ముందే కేసీఆర్ కొడుకును సీఎం కుర్చీలో కూర్చోబెడతారని ప్రచారం జరిగింది. కానీ ఆ చాన్స్ కూడా కేటీఆర్‌కు దక్కలేదు.

### అధికారం లేకుండా ఉండలేక

కేసీఆర్‌కు అధికారం అంటే పిచ్చి.. అధికారం లేకుండా ఉండలేరు అని ఆయన సన్నిహితులు చెబుతారు. అందుకే కేటీఆర్‌ను 6లో

## ఓటు వేస్తే
## పోహా, జిలేబీ ఉచితం

- ఎన్నికల వేళ వింత ఆఫర్



**ఇండోర్ (ప్రశ్న న్యూస్)** సాధారణంగా ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు హామీలు, ఆఫర్లు ఇస్తుంటాయి. కానీ మధ్యప్రదేశ్ లో దుకాణదారుల సంఘం అదిరిపోయే ఆఫర్ ప్రకటించింది. ఓటు వేసిన వారికి ఉచితంగా పోహా, జిలేబీ అందిస్తామని ఇండోర్ లోని ఒక దుకాణదారుల సంఘం ప్రకటించింది. అయితే ఈ ఆఫర్ ముందుగా ఓటు వేసిన వారికి మాత్రమేనని స్పష్టం చేసింది. ఇండోర్‌లో పోలింగ్ శాతాన్ని పెంచడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని 230 స్థానాలకు నవంబర్ 17న ఒకే దశలో ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్, బీజేపీల మధ్య గట్టి పోటీ ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో 6లో

## కాంగ్రెస్ గెలుపు గుర్రాల
# జాబితా సిద్ధం

- కాంగ్రెస్ తొలి జాబితాలో 70 అభ్యర్థులు.?
- కాంగ్రెస్ అభ్యర్థుల మొదటి జాబితా సిద్ధం
- పొత్తుల విషయంలోనూ కొలిక్కి వచ్చిన చర్చలు
- రెండింటిపై నేడే కీలక నిర్ణయం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీలు తమ తమ అభ్యర్థుల జాబితాలను ప్రకటిస్తున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ తొలి జాబితాను నేడు విడుదల చేసేందుకు సిద్ధమతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ జాబితాలో 70 మంది అభ్యర్థులు పేర్లు జాబితాలో ఉన్నట్లు సమాచారం. ఈ జాబితాకు కాంగ్రెస్ పార్టీ సిఈసి కూడా ఆమోదం తెలిపిందని వార్తలు వస్తున్నాయి. పార్టీలోని ముఖ్య నేతల పేర్లన్నీ దాదాపుగా తొలిజాబితాలోనే వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ జాబితాను రేపే విడుదల చేసేందుకు కాంగ్రెస్ పార్టీ రెడి అయినట్లు పార్టీ శ్రేణుల్లో వినిపిస్తోంది. 6లో

# విశాఖ నుంచే పాలన
# నిర్ణయంలో మార్పు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** విశాఖ నుంచి ముఖ్యమంత్రి జగన్ పాలన ప్రారంభం ముహూర్తం వాయిదా పడినట్లు తెలుస్తోంది. దసరా నుంచి విశాఖ కేంద్రంగా పాలన ప్రారంభించేలా కొంత కాలంగా కసరత్తు జరుగుతోంది. తాజాగా కార్యాలయాల ఏర్పాటు పైన అధికారుల కమిటీని ఏర్పాటు చేసారు. తాజా పరిణామాల నేపథ్యంలో విశాఖ లో సీఎం పాలన ప్రారంభం వచ్చే నెలకు వాయిదా పడినట్లు తెలుస్తోంది. అధికారుల కమిటీ నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకోనున్నారు.

### విశాఖలో పాలన ప్రారంభం

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మూడు రాజధానుల అంశం తెర మీదకు వచ్చింది. ప్రస్తుతం ఈ వ్యవహారం కోర్టు పరిధిలో ఉంది. విశాఖను పరిపాలనా రాజధానిగా మార్చాలనేది సీఎం జగన్ ఆలోచన. అందులో భాగంగా విశాఖ నుంచి పాలన ప్రారంభించాలని ముందుగా తన క్యాంపు కార్యాలయం అక్కడ ఏర్పాటు చేసుకోవాలని సీఎం జగన్ నిర్ణయించారు. విశాఖ నుంచి పాలన ప్రారంభించే అంశం పైన రెండు మూడు సందర్భాల్లో సీఎం జగన్ స్వయంగా వెల్లడించారు. దీంతో, దసరా నుంచి 6లో

## నిలకడగా
# చంద్రబాబు ఆరోగ్యం

- డాక్టర్ల కీలక ప్రకటన

- రాజమండ్రి జైల్లో చంద్రబాబుకు అలర్జీ సమస్యలు
- జైల్లోకి వెళ్లిన మరో వైద్య బృందం
- మీడియా సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శివకుమార్

6లో



## అమరావతి కేసు
# రీఓపెన్

- సీఐడీ కొత్త ట్విస్ట్ 6లో



## ప్రవళిక ఆత్మహత్య కేసులో
# బిగ్ ట్విస్ట్

- పోలీసుల సంచలన ప్రకటన

- ప్రియుడు మోసం చెయ్యటంతోనే ప్రవళిక ఆత్మహత్య
- ప్రేమ వ్యవహారమే కారణమని పోలీసులు స్పష్టం
- ఆధారాలు కూడా బయటపెట్టిసిన పోలీసులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాత్రికి రాత్రే సంచలనంగా మారిన ప్రవళిక ఆత్యహత్య కేసులో సంచలన విషయాలు బయటపడ్డాయి. గ్రూప్-2 పరీక్ష వాయిదా పడటం వల్లే తీవ్ర మనస్తాపానికి గురై ప్రవళిక 6లో

## ఆస్పత్రి బాత్రూంలో
# ప్రసవం

- పురిటి నొప్పులతో ఆస్పత్రికి వచ్చిన గర్బిణీకి షాక్
- ఎయిడ్స్ ఉందని ప్రసవానికి నిరాకరించిన సిబ్బంది
- నొప్పులు ఎక్కువ అవడంతో బాత్రూంలో డెలివరీ



**భోపాల్ (ప్రశ్న న్యూస్)** 9 నెలలు నిండి ప్రసవం కోసం ఆస్పత్రికి వెళ్లిన ఆ గర్భిణీ పట్ల డాక్టర్లు, వైద్య సిబ్బంది మానవత్వం లేకుండా ప్రవర్తించారు. గర్భిణీకి ఎయిడ్స్ ఉందని ఆమెకు డెలివరీ చేయడానికి నిరాకరించారు. వైద్యం చేయాల్సిన డాక్టర్లు, ఆరోగ్య కార్యకర్తలే ఆ గర్భిణీ పట్ల అమానవీయంగా ప్రవర్తించారు. ఓ వైపు గర్భిణీకి నొప్పులు తీవ్రం అవుతుండగా మరోవైపు డెలివరీ చేసేందుకు వైద్య సిబ్బంది ముందుకు రావడంతో ఆమెకు ఏం చేయాలో అర్థం కాలేదు. దీంతో ఆ మహిళా 6లో

## మ్యానిఫెస్టోతో మ్యాజిక్ చేయనున్న
# కేసీఆర్




- నేడు బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల
- మేనిఫెస్టోలో రైతులు, మహిళలకు పెద్దపీట
- వారి కోసం కొత్త పథకాలు 6లో



## చంద్రయాన్ 3 సక్సెస్‌కి గుర్తుగా
# ఆగస్టు 23న నేషనల్ స్పేస్ డే

- అధికారికంగా ప్రకటించిన కేంద్రం

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** 2023 ఆగస్టు 23వ తేదీ. దేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయే రోజు అది. ఆ రోజే చందమామ మన చేతికి అందింది. జాబిల్లిపై త్రివర్ణ పతాకం 6లో



# బీజేపీ, కాంగ్రెస్ బిగ్ ప్లాన్

## – టార్గెట్ కేసీఆర్, హరీశ్, కేటీఆర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ టార్గెట్గా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు భారీ స్కెచ్ వేస్తున్నాయి. రెండు పార్టీలకూ కొరకరాని కొయ్యలా తయారైన గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లతోపాటు కామారెడ్డి నియోజకవర్గాల్లో ముగ్గురు ముఖ్యనేతలే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. రాష్ట్రం మొత్తం గెలిస్తే ఒక లెక్కా ఈ నాలుగు మరో లెక్కా అనేలా కసరత్తు చేస్తున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టే లక్ష్యంతో కమలనాథులు వేసిన మాస్టర్ ప్లాన్ మైండ్ బ్లోయింగ్ అనేలా ఉంది.

### ఆ ముగ్గురే కీలకం

అధికార బీఆర్ఎస్‌లో స్టార్ అండ్ స్ట్రాంగ్ లీడర్స్ ముగ్గురే ముగ్గురు. ఓటమెరుగని ఈ నేతలపై పోటీ చేయడం అంటేనే విపక్ష పార్టీలకు సవాల్.. డిపాజిట్ దక్కించుకోవడమే పెద్ద టాస్క్. వాళ్లే సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు మరోసారి ఈ ముగ్గురి గెలుపుపై ఎవరికీ అనుమానం లేదు. వారిలో ఎవరికి ఎక్కువ మెజార్టీ వస్తుందనేదే ఎప్పుడూ తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున జరిగే చర్చ. సీఎం కేసీఆర్ రాజకీయాల్లో ప్రవేశించిన 1983లో తప్ప ఎప్పుడూ ఓటమి అన్నది ఎరుగలేదు. 1985 నుంచి అటు అసెంబ్లీ, ఇటు లోక్ సభ ఎన్నిక ఏదైనా గెలుపు కేసీఆర్ సొంతం అవుతూ వస్తోంది. ఆయన ఎదుర్కొన్న తొలి ఎన్నికల్లో తప్ప మరెప్పుడూ ఓటమన్నదే ఎదురు కాలేదు. సిద్ధిపేట నుంచి రాజకీయాల్లోకి వచ్చిన సీఎం కేసీఆర్ తెలంగాణ ఆవిర్భావం తర్వాత గజ్వేల్ నియోజకవర్గానికి మారారు. గత రెండు ఎన్నికల్లోనూ సీఎం గజ్వేల్ నుంచే గెలిచారు. ఎన్నికల్లో 58 వేల మెజార్టీతో గెలిచిన సీఎం ముచ్చటగా మూడోసారి పోటీ చేసేందుకు రెడీ అవుతున్నారు. మరోవైపు తొలిసారిగా కామారెడ్డి బరిలోకి దిగబోతున్నారు.

### కేసీఆర్‌పై స్ట్రాంగ్ లీడర్స్

ఐతే సీఎం కేసీఆర్ను నిలువరించడమే లక్ష్యంగా బలమైన అభ్యర్థులను బరిలో దింపే అన్వేషణలో పడ్డాయి కాంగ్రెస్, బీజేపీలు. ఈ సారి రెండు చోట్ల అసెంబ్లీకి పోటీచేస్తున్న సీఎం కేసీఆర్ పై పశ్చిమ బెంగాల్ ఫార్ములా ప్రయోగించాలని బీజేపీ స్కెచ్ వేస్తోంది. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీపై సుదేంధు అధికారిని పోటీకి పెట్టిన బీజేపీ మమతకు షాక్ ఇచ్చింది. ఇక్కడ అదే ఫార్ములా ప్రకారం గజ్వేల్ లో సీఎం కేసీఆర్ పై బీజేపీ ముఖ్యనేత ఈటలను, కామారెడ్డిలో మరో నేత విజయశాంతిని పోటీకి పెడితే ఎలా ఉంటుందనే చర్చ పార్టీలో జోరుగా సాగుతోంది. ఈటల సైతం దీనిపై హుజూరాబాద్ లో క్లారిటీ ఇచ్చేశారు. హుజూరాబాద్ తో పాటు గజ్వేలులోనూ పోటీ చే య ం బో త ం న్న ట్ల సంకేతాలిచ్చేశారు.

### కాంగ్రెస్ కూడా

ఇక కాంగ్రెస్ నుంచి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని మరోసారి బరిలో దింపేందుకు సిద్ధం అవుతోంది. ఇక సీఎం కేసీఆర్ పోటీ చేసే రెండో నియోజకవర్గం కామారెడ్డిలో కాంగ్రెస్ కు మైనార్టీ లీడర్ షబ్బీర్ అలీ రూపంలో బిగ్ హ్యాండ్ ఉండనే ఉంది. దీంతో సీఎం కేసీఆర్ కు గజ్వేల్ లో బీజేపీ నుంచి కామారెడ్డిలో కాంగ్రెస్ నుంచి గట్టిపోటీ ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయంటున్నారు పరిశీలకులు. ప్రత్యర్థుల ప్లాన్స్ అలా ఉంటే ఈసారి గత ఎన్నికల్లో సాధించిన మెజార్టీకన్నా సీఎం కేసీఆర్ కు ఎక్కువ మెజార్టీ వస్తుందంటున్నాయి బీఆర్ఎస్ వర్గాలు.

### సిరిసిల్ల నుంచి

ఇక ప్రతిపక్షాలకు ఛాలెంజ్ విసురుతున్న నియోజకవర్గాల్లో సిరిసిల్ల ఒకటి మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గం బీఆర్ఎస్ కంచుకోటగా స్థిరపడిపోయింది. కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గం నుంచి 2009లో తొలిసారిగా పోటీచేసి గెలుపొందారు. ఆ ఎన్నికల్లో హోరాహోరీగా జరిగిన పోటీలో కేటీఆర్ కేవలం 171 ఓట్ల తేడాతోనే విజయం సాధించారు. కానీ ఆ తర్వాత తిరుగు లేకుండా పోయింది. తన పనితీరుతోనే తానేంటో నిరూపించుకున్న కేటీఆర్.. ఏడాది తిరక్కుండానే 2010లో జరిగిన ఉప ఎన్నికల్లో ఏకంగా 68 వేల పైచిలుకు మెజార్టీతో రెండోసారి గెలుపొందారు. ఇక 2014లో తెలంగాణా ఏర్పాటు తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో 53 వేల మెజార్టీ.. 2018లో ఏకంగా 89 వేల మెజార్టీతో వరుసగా గెలుపొందారు. ఇక ఈ ఎన్నికల్లోనూ సిరిసిల్ల నుంచే పోటీచేస్తున్న కేటీఆర్.. లక్ష ఓట్ల మెజార్టీ టార్గెట్గా ప్రణాళికలు రచిస్తున్నారు. కేటీఆర్‌కు ప్రత్యర్థిగా కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి మరోసారి పోటీకి రెడీ అవుతున్నారు. ఇక ఇక్కడ కూడా బీజేపీ బలమైన అభ్యర్థి కోసం వెతుకుతోంది. అవసరమైతే బీజేపీ ఎంపీ బండి సంజయ్ నే బరిలోకి దింపితే ఎలా ఉంటుందనే చర్చ కూడా పార్టీలో జోరుగా సాగుతోంది.

### సిద్దిపేటలో

గజ్వేల్, సిరిసిల్ల ఒక ఎత్తైతే.. ఆ రెండింటికీ మించి విపక్షాలకు కొరకరాని కొయ్యగా మారిన మరో నియోజకవర్గం సిద్దిపేట.. సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గమైన సిద్దిపేట నుంచి మంత్రి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. చిన్నవయసులోనే డబుల్ హ్యాట్రిక్ సాధించిన ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించిన హరీశ్‌రావు. గత ఎన్నికల్లో రికార్డు మెజార్టీతో తన రికార్డును తానే బద్దలు కొట్టుకున్నారు. 2004లో తొలిసారి పోటీ చేసినప్పుడు 24 వేల ఆధిక్యంతో గెలిచి అసెంబ్లీలోకి అడుగుపెట్టిన హరీశ్ రావు.. ఆ తర్వాత ఇక వెనక్కి తిరిగి చూడలేదు. ప్రతీసారి తన మెజార్టీని తానే అధిగమిస్తూ.. విపక్షాల డిపాజిట్లను గల్లంతు చేస్తూ ముందుకు సాగుతున్నారు. గత ఎన్నికల్లో ఏకంగా లక్ష 18 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందడం హరీశ్‌కే సాధ్యమైంది. ఈ రికార్డును ఇప్పట్లో మరొకరు అధిగమించడం కూడా సాధ్యమయ్యేలా కన్పించడం లేదు.

ఈ నియోజకవర్గంలో హరీశ్‌రావును ఓడించడం కన్నా ఆయన మెజార్టీని తగ్గించడం ఎలా అన్నదే ప్రత్యర్థి పార్టీలకు పెద్ద సమస్యగా మారింది. హరీశ్‌పై దీటైన అభ్యర్థిని నిలిపి మెజార్టీని లక్ష దాటకుండా చూసుకోవడమే విపక్షాలకు సవాల్‌గా మారుతోంది. ఇందుకోసం బీజేపీ సరికొత్త ప్లాన్ రెడీ చేస్తోంది. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావును సిద్దిపేట బరిలో దింపడంపై చర్చ చేస్తోంది. రఘునందన్ సైతం సిద్దిపేటలో అయినా గజ్వేల్‌లో అయినా పోటీకి సై అంటూ ఎప్పటినుంచో సంకేతాలిస్తూ వస్తున్నారు.

# గాయపడ్డ కార్మికులకు మెరుగైన వైద్య చికిత్స

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం
- మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే జిఎంఆర్
- గాయపడ్డ కార్మికులకు పరామర్శ





**పటాన్చెరు ( ప్రశ్న న్యూస్)** బొల్లారం పారిశ్రామికవాడలోని అమర లాబ్స్ లో శుక్రవారం రాత్రి జరిగిన రియాక్టర్ల పేలుడులో తీవ్రంగా గాయపడి, ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను శనివారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఐదుగురు కార్మికుల పరిస్థితి విషమంగా ఉందని తెలియడంతో వెంటనే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుతో ఫోన్లో మాట్లాడి వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే జిఎంఆర్ కు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ప్రమాద ఘటనలో పరిశ్రమ నిర్లక్ష్యం కారణమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి పరిశ్రమ కార్మికుల రక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని పలుమార్లు పరిశ్రమల యాజమాన్యాలకు సూచించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వంతో పాటు పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి కార్మికులకు మెరుగైన పరిహారం అందిస్తామని తెలిపారు.ఎమ్మెల్యే జిఎంఆర్ వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కార్మిక విభాగం రాష్ట్ర నాయకులు వరప్రసాద్ రెడ్డిలు ఉన్నారు.

# ఘనంగ బతుకమ్మ పండగ ప్రారంభం





**భడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సంస్కృతికి ఆలవాలమైన బతుకమ్మ పండగ ఉత్సవాలు రాష్ట్రంలో మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో ఘనంగా ప్రారంభం కాగా భడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ పరిధిలోని కాలనీలన్ని బతుకమ్మ పాటలతో హోరెత్తించాయి. ఈ సందర్భంగా శ్రీ సాయి బాలాజీ హోమ్స్ పేస్ 2లో ప్రతి ఇంట్లో మహిళలు రంగు రంగుల పూలతో ఎంతో సుందరంగా బతుకమ్మలను పేర్చి సాంప్రధాయబద్ధంగా పూజించి నైవేధ్యాన్ని సమర్పించి ఇంటి ముందు ప్రత్యేకంగా అలంకచిన స్థలంలో బతుకమ్మలను ఉంచి ఆట పాటలతో సందడి చేసారు. అనంతరం సమీప చెరువులు కుంటల్లో నిమ్మజ్జనం చేసి ప్రసాధాన్ని పంచుకున్నారు. ఇదే విధంగా తోమ్మిది రోజుల పాటు బతుకమ్మలను పేర్చి ఆడి పాడి నిమ్మజ్జనం చేస్తారు.ఆకరు రోజున సద్దుల బతుకమ్మతో ఈ బతుకమ్మ పండుగకు ముగింపు పలుకుతారు. భాద్రపద అమావాస్య నుండి తోమ్మిది రోజుల పాటు అంటే అష్టమి వరకు బతుకమ్మ పండగను నిర్వహిస్తారు. బతుకమ్మ పండగ సందర్భంగా తోమ్మిది రోజుల పాటు మహిళలందరు చిన్న పెద్ద తేడా లేకుండా తెలంగాణ సంస్కృతి ఉట్టిపడే విధంగా ఎంతో ఉత్సాహంగా ఆడి పాడి సందడి చేయడంతో పండగ వాతావరణం సంతరించుకుంటుంది.

### ఆమనగల్ లో..

బతుకమ్మ పండగ ప్రారంభం సందర్బంగా పట్టణంలోని వీధులన్ని బతుకమ్మ పాటలో హోరెత్తించారు. ప్రతి ఇంటిలో బతుకమ్మలను పేర్చి అందరు తమ బతుకమ్మలతో ఒక చోట చేరి ఆడి పాడి సందడి చేసారు.అనంతరం బతుకమ్మలను నీటిలో నిమ్మజ్జనం చేసి ప్రసాధాలను పంచుకున్నారు.



బంగారు బతుకమ్మలో

# బోయిన్‌పల్లి ఆడపడుచులు



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అత్యతంగా ఇష్టపడే పండుగల్లో బతుకమ్మ పండుగని బోయిన్ పల్లి డివిజన్ మహిళామణుల ఆనందం చూస్తే ఇట్టే తెలిసిపోతుంది. నిన్న సికింద్రాబాద్ బోయిన్ పల్లి సాదుల్లా వెంచర్లో ఎంగిలి పువ్వులతో బతుకమ్మని అలంకరించడమే కాకుండా నల్గురు ఆశ్చర్యపడే విధంగా స్థానిక మహిళలు కలిసి ఒకే స్యారీ కోడ్ తో సుమారు ఇరవై మూడు మంది ఆడపడుచులు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ స్థానిక మహిళలు, చిన్న పెద్ద భేదం లేకుండా అందరూ కలిసి ఆనందంగా ఉత్సాహంగా చేసుకునే తెలంగాణ రాష్ట్ర అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు.మొదటి రోజుసందర్భంగా అన్ని రకాల ఫలహారాలు చేసి నైవేద్యం పెడుతూ ఎంగిలి బతుకమ్మనునిర్వహించుకుని అంగరంగవైభవంగా బతుకమ్మ పండుగను జరుపుకుంటామనిస్థానిక మహిళలు ముక్త కంఠంతో బతుకమ్మ పాటలతో అలరిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు.కూకుట్ పల్లి ఎమ్మెల్యే వివరణ: పువ్వులతో పూజించే ప్రాచీన సంస్కృతి, సంస్కారం, అలాగే తెలంగాణ ఆడపడుచుల సాంప్రదాయం. అదిగాక రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గం ఆడపడుచుల కోసం ఏర్పాటు చేసిన బతుకమ్మ వేదిక.కానీరాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన విషయం అందరికి తెలిసిందే, అలాగే స్టేట్ ఎలక్షన్ కమిషన్‌తెలంగాణ ఆడపడుచులను దృష్టిలో పెట్టుకొని బతుకమ్మవేడుకలకు మున్సిపల్ అధికారులు సహకరించే విధంగా సూచనలు చేస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.తొమ్మిది రోజులు తొమ్మిది తీరులుగా అంగరంగ వైభవంగానిర్వహించుకునే బతుకమ్మ పండుగ అందరికీ ఆనందం రెట్టింపు అయ్యేలా పాటలతో చెయ్యి చెయ్యి కలుపుతూ సంబరాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, నియోజకవర్గం మహిళామణులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

# మంథని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో నవరాత్రి వైభవం



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని అందంగా అలంకరించారు. తొమ్మిది రోజులపాటు జరిగే నవరాత్రి ఉత్సవాల్లో విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. ఈ నవరాత్రుల్లో ముత్తైదువలు అమ్మవారికి ఓడినించుకోవడం వల్ల ఎంతో శుభం కలుగుతుందని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం. నవరాత్రి ఉత్సవాల్లోని దసరా పండుగ చివరి రోజున అమ్మవారిని పట్టణ పురవీధుల గుండా ఊరేగిస్తారు. ప్రతి వాడలోను ఉట్టి కట్టి ఉట్టిని పగలగొడతారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజుల పాటు ఎక్కాహం ( నిరంతర ) సామూహిక భజన కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుంది. అలాగే తొమ్మిది రోజులపాటు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ చైర్మన్ మారుపాక చంద్రకళ రమేష్, ఆలయ డైరెక్టర్లు పోతరాజు వెంకటలక్ష్మి సమ్మయ్య, బత్తుల విజయలక్ష్మి, నీలం రమేష్, కాయితోజు సమ్మయ్య, బడికెల శ్రీనివాస్, కొత్త బాలయ్య, ఎండోమెంట్ ఈవో రాజ్ కుమార్ లు కోరారు.

# శ్రీ మహాలక్ష్మి కాలనీ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**అంబర్ పేట (ప్రశ్న న్యూస్)** అంబర్ పేట డివిజన్ శ్రీ మహాలక్ష్మి కాలనీ న్యూ పటేల్ నగర్ లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం బతుకమ్మ సంబరాల్లో కాలనీ మహిళలు, చిన్నపిల్లలు, కలిసి ఆటపాటలతో అలరించారు. తెలంగాణ ఆడపడుచులు జరుపుకునే పండగ బతుకమ్మ గొప్పతనాన్ని చరిత్రను తెలిపే ఆటపాటలతో ఇలా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని కాలనీ మహిళలు హర్షం వ్యక్తం చేశారు.బతుకమ్మను తొమ్మిది రోజులు ఒక్కో రోజు ఒక్కో పేరుతో బతుకమ్మను జరుపుకుంటారు అని అన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఎంగిలి పూల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

# ఉచిత ఇంటిగ్రేటెడ్ యోగా శిబిరాన్ని విజయవంతం చేద్దాం: నందనం కృపాకర్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పూజ్య స్వామి పరమార్ధదేవ్ యోగా శిబిరాన్ని విజయవంతం చేయాలని భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి నందనం కృపాకర్ పిలుపునిచ్చారు. చందానగర్ పిజెఆర్ స్టేడియంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ తారానగర్ విద్యానికేతన్ స్కూల్ లో సోమవారం ఉదయం 6 గంటల నుండి 7:30 గంటల వరకు పతంజలి యోగ పీఠ్ ముఖ్య కేంద్రీయ ప్రభారీ డాక్టర్ పూజ స్వామి పరమార్థ దేవ్ జీ నేతృత్వంలో ఉచిత ఇంటిగ్రేటెడ్ యోగా శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన యోగ ప్రేమికులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెద్ద సంఖ్యలో హాజరై స్వామీజి శిబిరాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పతంజలి భారత్ స్వాభిమాన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివకుమార్, పతంజలి యోగ సమితి హైదరాబాద్ వెస్ట్ జిల్లా అధ్యక్షులు విఠల్, భారత్ స్వాభీమాన్ ట్రస్ట్ హైదరాబాద్ వెస్ట్ జిల్లా ఉపాధ్యక్షులు నూనె సురేందర్, పతంజలీ యోగ సమితి ప్రతినిధులు ధీరజ్ సింగ్, తరిగొప్పుల స్వేత, కుల్వంత్ సింగ్ రాజ్ పురోహిత్, జ్యోతి, వెంకటాచారి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ పోలీస్ తనిఖీల్లో భాగంగా వేరువేరు చోట్ల

### 59 లక్షల 9 వేల రూపాయలు పట్టివేత

**నగదు తో పాటు 18 తులాల బంగారం పట్టుకున్న పోలీసులు**

**మేడ్చల్ సి.ఐ.బి.ఎన్.రెడ్డి**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )మేడ్చల్ కేంద్ర ఎన్నికల కమిషన్ అమలు జరుగుతున్న సందర్భంగా మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు తనిఖీలలో భారీగా నగదు పట్టు పడ్డదని సిఐ బి.ఎన్. రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈనెల ఏడవ తేదీ నుండి 13వ తేదీ వరకు మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలలో భాగంగా ఎలాంటి ఆధార పత్రాలు లేకుండా 59 లక్షల 9 వేల రూపాయల నగదుతో పాటు 18 తులాల బంగారం పట్టు పడిందని ఆయన చెప్పారు.ఈ మేరకు పట్టుబడ్డ రూపాయలను స్క్రీనింగ్ కమిటీకి అప్పజెప్పి ఆధార పత్రాలు ఉన్నవారు స్క్రీనింగ్ కమిటీకి చూపినట్లయితే విచారణ అనంతరం తిరిగి డబ్బులు ఇచ్చే అవకాశం ఉందని సీఐ నరసింహారెడ్డి వెల్లడించారు.రాబోయే శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఒక వ్యక్తి యాభై వేల రూపాయల మించి నగదును కలిగి ఉన్నట్లయితే కచ్చితంగా ఆధారాలు చూపించాలని, లేనియెడల అట్టి నగదును జప్తు చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ఓటర్లను ప్రభావితం చేసే కానుకలు ( చీరలు, కుక్కర్లు, వెండి బంగారు ఆభరణాలు, టోకెన్లు ) మరే ఇతర వస్తువులను అక్రమంగా కలిగి ఉన్న కూడా అది ఎన్నికల నియమావళి కిందకే వస్తుందని. ముందస్తు సమాచారం ఇచ్చిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచడమే కాకుండా అట్టి వారికి తగిన గుర్తింపు కూడా ఇవ్వడం జరుగుతుందని. ప్రజలు సిబ్బందికి సహకరించి ఎన్నికలు సజావుగా జరిగేలా తోడ్పాటు అందించాలని సీఐ కోరారు ఇప్పటికైనా వాహనాలలో ప్రయాణించే వ్యక్తులు 50 వేల రూపాయల కంటే ఎక్కువ ఉన్నట్లయితే వాటికి సంబంధించిన ఆధార పత్రాలను వెంబడి తీసుకొని రావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎస్సైలు,కానిస్టేబుల్లు పాల్గొన్నారు..

## శిల్పారామంలో ప్రారంభమైన అల్ ఇండియా సారీ మేళ

**-సందర్శకులను కట్టిపడేస్తున్న సరికొత్త సారీ డిజైన్లు**



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) మాదాపూర్ లోని శిల్పారామంలో ప్రారంభమైన అల్ ఇండియా సారీ మేళకి మహిళల నుండి మంచి స్పందన వస్తుంది. ఈ సారి కొత్త డిజైన్స్ రావడం చాలా సంతోషంగా ఉంది అని సందర్శకులు అంటున్నారు. ధర్మవరం, మైసూర్ సిల్క్, గద్వాల్, చందేరి ఉప్పాడ పట్టు , కాటన్ , బనారసీ చీరలు, బెంగాలీ కాటన్, పెయింటింగ్ చీరలు, నారాయణపేట , గొల్లబామ, జాంధానీ ,లెనిన్, బందీని, ఎంబ్రాయిడరీ, కలంకారీ, మంగళగిరి, పటోళ్ల చీరలు అందుబాటులో ఉన్నాయి. శిల్పారామం ఆవరణ లో మహిళా సిబ్బంది సందర్శకులు బతుకమ్మ ఆట పాటల్లో పాల్గొన్నారు. శనివారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మైథిలి అనూప్ బృందం చే మోహినియాట్టం ప్రదర్శనలో దేవి స్తుతి, కీర్తనం, చోలకెత్తు, జయదేవకి కిశోర, అంశాలను ప్రదర్శించి మెప్పించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా ప్రొఫెసర్ భాగవతులు సేతురాం శిష్య బృందం ఓంకారకారిని, శృంగారలహరి, ఎన్నగమనసుకు రాణి, మోదమున మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

## ఘనంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలను శనివారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమతా నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా డివిజన్ పరిధిలోని కాలనీల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వచ్చిన వారందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ఉప్పొంగిన ప్రేమకు తడిసిముద్దయ్యా ఆశీర్వదించిన అందరికి కృతజ్ఞతలని తెలిపారు.తన జన్మదినం సందర్భంగా డివిజన్ నాయకులు,అభిమానులు, కార్యకర్తలు,చూపిన ప్రేమ, ఆప్యాయతలు మీ దీవెనలు మరవలేనిదని,ఈ అభిమానం, ఆప్యాయత,ప్రేమ ఎల్లప్పుడూ నాపై ఇలాగే కొనసాగాలని మనసారా కాంక్షిస్తున్నానని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు





శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)బతుకమ్మ అంటే బతుకునిచ్చిన అమ్మ ప్రకృతిని పూజిస్తూ మహిళలను గౌరవిస్తూ వారి ఔన్నత్యాన్ని చాటుతున్న బతుకమ్మ పండుగ ప్రపంచానికి ఆదర్శంమని బీసీ ఐక్యవేదిక చైర్మన్ భేరి రామచందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లిలోని నేతాజీ నగర్ కాలనీలో భేరీ రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ సంబరాలను విశ్వమంతా మారు మోగేలా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరుకుంటూ తెలంగాణ ఆడబిడ్డలకి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బేరి అనురాధ యాదవ్,నర్మదా యాదవ్, అనిత సాగర్,యాదమ్మ, జయమ్మ, కృష్ణవేణి,రాధమ్మ, భేరీ సంధ్యా యాదవ్, సోమిని యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆట పాటలతో మొదలైన పూల పండగ..!!

**ఊరూరా ఉత్సవాలు తొమ్మిది రోజులు పాటు నిర్వహణ**

**ఎంగిలిపూల బతుకమ్మతో మొదలు సద్దుల బతుకమ్మతో ముగింపు**





జూలూరుపాడు (ప్రశ్నన్యూస్) బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో. బంగారు బతుకమ్మ ఉయ్యాలో. అంటూ జూలూరుపాడు మండల పరిధిలో ఊరూరా ఆట పాటలతో సందడి మొదలైంది సాంప్రదాయబద్ధంగా పట్టుచీరలతో ముస్తాబైన మండల ఆడపడచులు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై ఆటపాటలతో ఆనందోత్సవాలతో నిర్వహించు కుంటున్నారు. ఒక్కొక్క పువ్వును పేరుస్తూ. రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి పైన పసుపుతో చేసిన గౌరమ్మను ఉంచి ఆడి, పాడు తున్నారు. తొమ్మిది రోజులు బతుకమ్మ ఉత్సవాలు 14న అమావాస్య (శనివారం) రోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై 22న ఆదివారం రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది కాగా. తొమ్మిది రోజులు ఏ రోజుకు ఆరోజు ప్రత్యేకంగా పూజించడం ఈ పండుగ ప్రత్యేకత. ప్రతిరోజూ సాయంత్రం వేళల్లో అమ్మవారిని తంగేడు, తామర, జిల్లేడు, గునుగ, బంతి, చేమంతి, నందివర్ధనంలాంటి వివిధ రకాల పూలతో పేర్చి చుట్టూ రెండు చేతులతో చప్పట్లు కొడుతూ 'బతుకమ్మ బతుకమ్మ' అంటూ రకరకాల పాటలు పాడుకుంటూ ప్రకృతితో మమేకమైన . జానపద పాటలతో గౌరీదేవిని పూజిస్తున్నారు. పూలతో చేసిన బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేయడంతో బతుకమ్మ ముగుస్తుందని మహిళలు తెలుపుతున్నారు.

## ఘనంగా ప్రపంచ విద్యార్థి దినోత్సవం



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) ప్రపంచ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రపంచ విద్యార్థి దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిపోయిన రామస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న, మాజీ రాష్ట్రపతి, ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ వర్సిటీ ఆచార్య నాగరాజు, ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అబ్దుల్ కలాం అను శాస్త్రవేత్తగా శాస్త్ర సాంకేతిక రంగాలలో ఆయన సాధించిన విజయాలు రాజకీయ జీవితంలో ఉపాధ్యాయుని పాత్ర పోషించారు అన్నారు. మన దేశానికి 11వ రాష్ట్రపతిగా విశేష సేవలను అందించారని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది విద్యార్థులకు ఆయన ఒక రోల్ మోడల్ అని ఆయన గౌరవార్థం భారతదేశం లోనే అనేక విశ్వవిద్యాలయాలు డాక్టరేట్ తో సత్కరించాయని గుర్తు చేశారు. విద్యార్థుల జీవితంలో ఒక లక్ష్యాన్ని కలిగి ఉండాలని ప్రతి చోట జ్ఞానాన్ని గ్రహించాలని తాను నిర్ధారించుకున్న లక్ష్యం కోసం కష్టపడి పని చేయాలని ఓటమి గురించి ఆలోచించకుండా విద్యార్థులు తమ భవిష్యత్తులో తమ పాత్ర సమర్థవంతంగా పోషించాలని, అప్పుడే అనుకున్న ఫలితాలు వస్తాయని కలం ఎప్పుడు చెప్తుండే వారన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ విద్యాలయ ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎంఎస్ మేత్రి, విద్యార్థులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉష్ణప్రసాద్,జనార్ధన్, బాలన్న, అమ్మయ్య చౌదరి,తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద హై టెన్షన్

**-బాబు అరెస్టుతో మద్దతుదారుల మెరుపు నిరసన**

**-మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద హై టెన్షన్**



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను నిరసిస్తూ కొంతమంది ఆందోళనకు దిగడంతో శనివారం మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద హైటెన్షన్ నెలకొంది. మియాపూర్ మెట్రో స్టేషన్ నుండి ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వరకు బాబు అరెస్టుకు నిరసిస్తూ ఆయన మద్దతుదారులు నిరసన చేపట్టాలని పులుపునివ్వడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ నేపథ్యంలో మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద నిరసనకారులతో రసాభాసగా మారింది. దీంతో పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకు దిగిన నిరసనకారులను అడ్డుకున్నారు. మేము శాంతియుతంగా నిరసనను తెలిపితే అడ్డుకోవడమేంటని చంద్రబాబు మద్దతుదారులు మెట్రో స్టేషన్ అధికారులపై మండిపడ్డారు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరగడం, సాంకేతిక కారణాలు చెబుతూ మెట్రో స్టేషన్ అధికారులు మూసివేశారు.

## నిరుద్యోగుల ఉసురు ముఖ్యమంత్రి కేసీఆర్ కు తగులుతుంది

**వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి కోట్ల వాసుదేవ్**



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్)హైదరాబాద్ అశోక్ నగర్ లో గ్రూప్ 2 అభ్యర్థి ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకర విషయం అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి కోట్ల వాసుదేవ్ వ్యక్తం చేశారు. ఉద్యోగం కోసం కన్న తల్లీ దండ్రులను వదిలి హైదరాబాద్ వచ్చి హాస్టల్లో ఉంటూ, కోచింగ్ తీసుకుంటూ ఉండి లేక ఐదు రూపాయల భోజనం చేస్తూ,చెప్పులు లేక పుస్తకాలు లేక కన్న కష్టం పడుతూ చదువు కొనసాగిస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం గత 9 సంవత్సరాల నుండి ఉద్యోగాలు నింపక నిర్లక్ష్యం చేస్తూ ఉండడం వల్ల ఎంతో మంది నిరుద్యోగులు ఈ బంగారు తెలంగాణలో ఆత్మహత్య చేసుకుంటూ ఉన్నారు అని, బతుకమ్మ ఆడాల్సిన బిడ్డ ప్రవల్లిక శవం అయ్యిందని,అయ్యా ముఖ్యమంత్రి నీ బిడ్డకు ఉద్యోగం లేక ఎంపీగా ఓడిపోయి మూడు నెలలు ఖాళీగా ఉంటే నీ గుండె తరుక్కుపోయింది.మరి ఈ ప్రవళిక వాళ్ళ అమ్మానాన్న ఎన్ని బాధలు పడ్డారో ,ఎంత కష్టపడ్డారో,ఏం తిన్నారో బిడ్డను చదువుపించుకుంటుంటే కనీసం వాళ్లకి ఉద్యోగాలు ఇవ్వలేనటువంటి దుర్మార్గపు ప్రభుత్వం నీది అని ముఖ్యమంత్రిగా నువ్వు ఒక్క క్షణం ఉండడానికి వీల్లేదు అని తెలిపారు.ప్రవళిక ఆత్మహత్యకు ముమ్మాటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కారణమని అన్నారు నిరుద్యోగుల ఉసురు ముఖ్యమంత్రి కేసీఆర్ కి తగులుతుందన్నారు.ప్రవల్లిక లాగా ఇంకా ఎంతమంది చనిపోతే ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందిస్తారని వారు ప్రశ్నించారు.

## వైయస్సార్టి.పి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే టికెట్కు సాతాల గోపాల్ దరఖాస్తు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ కోసం ఆ పార్టీ అసెంబ్లీ కోఆర్డినేటర్ సాతల గోపాల్ శనివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్ఆర్టీపీ చీఫ్ వైఎస్ షర్మిల నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాల్లో పోటీకి సిద్ధమయ్యామని, మహానేత స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధితో ఆయన ఇప్పటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. జనం కోసం.. జనం మనిషి.. అనే నినాదంతో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు ముందుకు సాగుతారని, కుత్బుల్లాపూర్ గడ్డపై వైయస్సార్ టి.పి జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలి

**-రాజకీయ పార్టీలకు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) తెలంగాణలో జర్నలిస్టులకు సంబంధించిన పలు సమస్యలను అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. ఈ ఎన్నికల్లో తాము అధికారంలోకి రాగానే ఆయా సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య డిమాండ్ చేశారు. అధికార బీఆర్ఎస్ పార్టీతో సహా అన్ని ప్రధాన ప్రతిపక్ష పార్టీలు జర్నలిస్టుల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు. ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ ఇతర రాజకీయ పార్టీలు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ జర్నలిస్టుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. గత ఎన్నికల్లో జర్నలిస్టుల సమస్యలను మేనిఫెస్టో లో చేర్చి అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించిందన్నారు. తొమ్మిదేళ్ళుగా ముఖ్యమంత్రి కేసీఆర్ జర్నలిస్టులకు అనేక సార్లు హామీలిచ్చి ఆశలు రేకెత్తించారని, చివరికి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేదాకా కూడా జర్నలిస్టుల సంక్షేమానికి ఏమీ చేయలేదని ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించినా కూడా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని తెలిపారు. కరోనా సమయంలో వందలాది మంది జర్నలిస్టులు చనిపోవడం, అనారోగ్యానికి గురి కావడం జరిగిందని, చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి కేవలం లక్ష రూపాయలు సహాయం అందించి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ వంటి నగరాల్లో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను శాశ్వతంగా పరిష్కరించకుండా కేవలం కొన్ని జిల్లాల్లో కొంతమందికి అనధికారికంగా ఇళ్ళస్థలాలిచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు అవమానాలు, అన్యాయాలు తప్ప తొమ్మిదేళ్ళుగా జరిగిందేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు, ఇండ్ల నిర్మాణం, పెన్షన్ స్కీమ్, హెల్త్ కార్డులపై అన్ని ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందించడం, సంక్షేమ నిధిని మరో వంద కోట్లకు పెంచడం, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం, చిన్న, మధ్య తరహా పత్రికలను ఆదుకోవడం తదితర డిమాండ్లను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని వారు కోరారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే ఈ డిమాండ్లను పరిష్కరిస్తామని అన్ని పార్టీలు హామీ ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలను మేనిఫెస్టో లో చేర్చి పరిష్కరిస్తామని ఖచ్చితమైన హామీ ఇచ్చిన పార్టీలకు జర్నలిస్టులు మద్దతు ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు.





ప్రజాప్రశ్న



# ఇప్పటికీ జగనన్న ఇళ్లు కట్టలేదు

**కాకినాడ** రాష్ట్రం మొత్తంలోనే మొట్టమొదటిసారిగా కాకినాడలో ఈ జగనన్న ఇళ్లను ప్రారంభిస్తే ఇప్పటికి కూడా అక్కడ ఇళ్ల నిర్మాణాలు జరగలేదని., అలాగే కాకినాడ నగరానికి సుమారు 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొమరగిరిలో ఇళ్ళ పట్టాలు ఇచ్చినప్పటికి నేటికి ఇళ్ళ నిర్మాణాలు పూర్తి కాలేదని జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వాసిరెడ్డి శివ అన్నారు. సామర్లకోట పట్టణంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి జగనన్న గృహాలను లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ కొమరగిరిలో కాకినాడ ప్రజలకు కేటాయించిన జగనన్న గృహాలను సందర్శించి అక్కడ వాస్తవ పరిస్థితులు ప్రజలకు తెలియజేశారు . ఈ సందర్భంగా వాసిరెడ్డి శివ మాట్లాడుతూ రాష్ట్రం మొత్తంలోనే మొట్టమొదటిసారిగా కాకినాడలో ఈ జగనన్న ఇళ్లను ప్రారంభిస్తే ఇప్పటికి కూడా అక్కడ ఇళ్ల నిర్మాణాలు జరగలేదని అలాగే కాకినాడ నగరానికి సుమారు 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొమరగిరిలో ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇప్పటికి కూడా అక్కడ ఎవరు ఇల్లు కట్టుకోలేని పరిస్థితి ఉందని తెలిపారు జగన్మోహన్ రెడ్డి ఎంతసేపు పవన్ కళ్యాణ్ ను వ్యక్తిగతంగా దూషించడం తప్ప ఏమి అభివృద్ధి సాధించారని ఆయన సామర్లకోట పట్టణానికి అతి దగ్గరలో ఉన్న కొమరగిరి వస్తే ఇక్కడ వాస్తవా లు తెలిసేవని కానీ ఆయన ఎప్పుడూ కూడా ప్రజలను మభ్య పెట్టి కాకి లెక్కల చెప్పారని ఈ సందర్భంగా వాసిరెడ్డి శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అట్ల సత్యనారాయణ , జిల్లా కార్యదర్శి బడే కృష్ణ, సిటీ ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ ,జనసేన నాయకులు ఆకులు శీను, వాద్రేవు లోవరాజు ,అగ్రహారం సతీష్, దారం సతీష్ ,తదితరులు పాల్గొన్నారు

# వారంటీ లేని పథకాలు కాంగ్రెస్‌వి

**కమాన్ పూర్** ఐదేండ్లు మా సర్కారు లేదని చెప్పటోళ్లు ఎన్నికలు వస్తున్నాయని గ్యారెంటీ, వారంటీ లేని పథకాలతో ముందుకు వస్తున్నారని, గ్యారెంటీ లేని పథకాలను నమ్మితే నట్టేట మునుగుతామని కమాన్‌పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇనగంటి రామారావు, బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు పేర్కొన్నారు.కమాన్‌పూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో శనివారం గుండె గుండెకు గులాబీ జెండా కార్యక్రమంలో బాగంగా ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మంథని అభివృద్ధి గురించి అవగాహన కల్పించగా గొల్లపల్లి వాసులు బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ గారికే సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇనగంటి రామారావు, యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్ మాట్లాడుతూ ఈనాడు ఎన్నికలు వస్తున్నాయని ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టేలా కాంగ్రెస్ నాయకులు గ్యారెంటీ పథకాల పేరుతో వస్తున్నారని, ఆనాడు అనేక ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు ఈ పథకాలు గుర్తుకు రాలేదా అని వారు ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాక మానిఫెస్టోలో పెట్టని అనేక పథకాలకు రూపకల్పన చేసి అమలు చేశారని, ప్రజల అవసరాలను గుర్తించి పథకాలు రూపొందించారే తప్ప ఓట్ల కోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. తొమ్మిదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసే పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసే బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాల్సిన అవసరం ఉందన్నారు. నాలుగేండ్లు ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్‌కు అవకాశం కల్పిస్తే ఎంతో అభివృద్ధి చేయడంతో పాటు ఈ ప్రాంత పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేశారని వారు గుర్తుచేశారు. ముఖ్యంగా పేద వర్గాలకు ప్రభుత్వ ఫలాలతో పాటు పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా అనేక సేవలు అందించారని వారు తెలిపారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ మాటలు నమ్మి ఐదేండ్లు అభివృద్ధిలో వెనుకబడిపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మన ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి పట్టణాలకే పరిమితమయ్యే నాయకులకు బుద్ది చెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఐదేండ్లలో ఒక్కసారైనా మన కష్టాలు కన్నీళ్లు తుడిచేందుకు ఎమ్మెల్యే వచ్చాడా అని ఆలోచన చేయాలని వారు అన్నారు. ఆపదలో ఉన్నామంటే నేనున్నానంటూ ధైర్యం ఇచ్చే నాయకుడే పుట్ట మధూకర్ అని వారు కొనియాడారు. మధన్న గెలుపుతోనే మన బతుకులు మారుతాయని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతీ పథకం చేర్చని గడప లేదని, లబ్ది పొందని వాళ్లు ఎవరూలేరని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడం పుట్ట మధూకర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా పేదవర్గాలకు ఆర్థిక బారం పడకుండా ఆలోచన చేసే జననేత పుట్ట మధూకర్ అని, ఇప్పటికే మతాశిశు ఆస్పత్రి, డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేశారని, రాబోయే రోజుల్లో పేద బిడ్డల ఉన్నత చదువుల కోసం హైదరాబాద్‌లో హాస్టల్ వసతి కల్పించి రూపాయి ఖర్చు లేకుండా చదివించేలా ఆలోచన చేస్తున్నారని వారు గుర్తు చేశారు. మన కోసం పనిచేసే నాయకుడు కావాలా లేక మన ఓట్ల కోసం ఎన్నికలప్పుడే వచ్చే నాయకుడు కావాలో ఆలోచన చేయాలని వారు స్పష్టం చేశారు. మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్‌ను గెలిపించుకుని మన మంథని, మన గ్రామాలకు అభివృద్ధి బాటలు వేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దామెర సంపత్, గొల్లపల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చిగురు భూమయ్య, యూత్ అధ్యక్షుడు గుమ్మడి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, వార్డు సభ్యుడు సలేంద్ర రమేష్, నాయకులు మేకల కొమురయ్య, గాండ్ల మహేందర్, ఎంచర్ల శంకరయ్య, మేకల సతీశ్, చొప్పరి శ్రీనివాస్, సాగర్ల పవన్, ఐట్ల పవన్ కళ్యాణ్, నాగపూరి బాలయ్య, రాపాక కొమురయ్య, మామిడ్ల సాయి, ఆకుల రవి, అర్కటి సాగర్, మేనారి రాజయ్య, అర్కటి చిన్న మహంకాళి, సాన సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని ప్రవళికది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

**చొప్పదండి** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధుర నగర్ లో విలేకరుల సమావేశంలో టిపిసిసి అధికార ప్రతినిధి చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం నిర్వహించారు.ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ హైదరాబాదులో గ్రూప్స్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ప్రవళికది ఆత్మహత్య కాదు ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యనని అన్నారు.ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి కూడా డీఎస్సీ, గ్రూప్స్ ఉద్యోగ పరీక్షలు నిర్వహించకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని తెలిపారు.నాడు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్నది - నేడు ఉద్యోగాల కోసం ఆత్మహత్యలు చేసుకుంటున్నది విద్యార్థులేనని అన్నారు.నీళ్లు నిధులు నియామకాల్లో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం తోనే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం జరిగిందని తెలిపారు.లక్షలాది మంది యువత ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో ప్రిపేర్ అవుతున్నారు.

ఎన్నికలు ఉన్నాయని తెలిసి కూడా ఉద్యోగ పరీక్షలు వాయిదా వేస్తూ నిరుద్యోగ ఆశయాలను సీఎం కేసీఆర్ నీరుగార్చాడని అన్నారు.టీఎస్పీఎస్సీ అక్రమాలకు అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారింది, ఏ పరీక్షను సరిగా నిర్వహించకుండా టీఎస్పీఎస్సీ సభ్యుల వ్యవహరించారు.యూపీఎస్సీ తరహాలో, టిఎస్పిఎస్సి నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది కాలంలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తుందని చెప్పారు.యూపీఎస్సీ తరహాలో నోటిఫికేషన్ క్యాలెండర్ విడుదల ప్రతి ఏడాది ఉద్యోగాల భర్తీ చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని చెప్పారు.విద్యార్థులు, నిరుద్యోగులు ఎవ్వరు ఆధ్వర్యంలో, తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామడుగు, బోయినిపల్లి మండల అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి, వన్నెల రమణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, వీరేశం, సుదీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్పొరేటర్ పీయే ఇంట్లో డ్రగ్స్ స్వాధీనం

**హైదరాబాద్** బోరబండ బీ అర్ ఎస్ కార్పొరేటర్ పీఏ ఇంట్లో డ్రగ్స్ దాడులు కలకలంరేపాయి. కృష్ణా నగర్ లో నార్కోటిక్స్ అధికారుల దాడులు నిర్వహించారు. మహ్మద్ ఇస్మాయిల్ అలియాస్ చోర్ అబ్బు ఇంట్లో అరు గ్రాముల కొకైన్ స్వాదీనం చేసుకున్నారు. ప్రస్తుతం బోరబండ కార్పొరేటర్ వద్ద పీఏ గా చోర్ అబ్బు పనిచేస్తున్నాడు. నార్కోటిక్స్, ఎక్సైజ్ అధికారులు నమోదు చేసారు. గతంలో చొర్ అబ్బా మీద ఎస్ అర్ నగర్ సీఎస్ లో పలు చోరీ కేసులు, బెట్టింగ్ కేసులు నమోదయినట్లు సమాచారం.

# ఆర్టీసీ బస్సు బ్రేకులు ఫెయిల్

## - డ్రైవర్ చాకచక్యం లో ప్రయాణికులుక్షేమం

**హైదరాబాద్** బస్సు బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. బస్సు డ్రైవర్ చాకచక్యంగా ప్రయాణికుల ప్రాణాలకు ముక్కు వాటిల్లకుండా బస్సును అదుపు చేసి ప్రయాణికులను క్షేమంగా రోడ్డు పక్కకు చేర్చాడు. ఈ సంఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేబీఆర్ పార్కు దగ్గర కోటి నుండి పటాన్చెరువు వెళ్తున్న ఆర్టీసీ బస్సు బ్రేకులు ఫెయిలయ్యాయి. డ్రైవర్ అప్రమత్తమయ్యాడు. ప్రయాణికులేవరికి హాని కలకుండా పార్కు సైడు ఉన్న ఫుట్ పాత్ పైకెక్కించి బస్సును ఆపాడు. ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు. ఆ సమయంలో బస్సులో సుమారుగా 45 మంది ప్రయాణికులు ఉన్నట్లు బస్సు డ్రైవర్ వెంకటేష్ గౌడ్ తెలిపాడు. ఎవరికి గాయాలు కాకుండా ప్రాణహాని లేకుండా బస్సు ను నడిపినందుకు డ్రైవర్ వెంకటేష్ గౌడ్ సమయస్ఫూర్తిని

# పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత దూషణ సరికాదు

## - జనసేన పార్టీ నాయకుడు బంగురు రామదాసు

**అరకులోయ** అరకు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు బంగురు రామదాసు మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి పై జనసేన పార్టీ నాయకులు ద్వేజమెతారు రాష్ట్రం లో జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ పై జగన్ మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ మీద వ్యక్తిగత గా విమర్శించారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పదజాలలు వాడవచ్చా నేషనల్ ఇంటర్నేషనల్ అనుకుంటూ ఒకరిని విమర్శించే ముందు ఆలోచించడం తెలియదా. జగన్ మోహన్ రెడ్డికి పవన్ కళ్యాణ్ మీద వ్యక్తిగతంగా విమర్శించడం తప్ప జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అడిగిన దానికి సరైన సమాధానం ఇవ్వడం మీకు తెలియదా చేతకాదా. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూటిగా రాష్ట్ర అభివృద్ధి కోసం అడుగుతున్నారు ప్రజాక్షేమం కోసం అడుగుతున్నారు ప్రజల పట్ల ఆయన అడుగుతున్నప్పుడు ఆయనకు సమాధానం మీరు మీడియముందు సభను ఉద్దేశించి మాట్లాడే విధానాలు మీకు రానప్పుడు ఎందుకు దాన్ని మీరు మాట్లాడాలి. ప్రతిదానికి ఆయన మూడు పెళ్లి ళ్లు నేషనల్ పెళ్లిళ్లు ఇంటర్నేషనల్ పెళ్లిళ్లు ఆయన వ్యక్తిత్వం జీవితం కోసం మీరు విమర్శిస్తుంటే మరి రాష్ట్రాన్ని ఏం చేస్తున్నారు. మీరు రాష్ట్ర ప్రజలకు మీరు ఏమి ఉద్దేశించి చెప్తున్నారు. పవన్ కళ్యాణ్ అడిగింది పోలవరం ప్రాజెక్ట్ పవన్ కళ్యాణ్ ని అడిగింది. ప్రజలకు మంచి సుపరిపాలన పరిపాలన కావాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచకమైనటువంటి పరిపాలన జరుగుతుంది. ప్రశ్నించిన వాడికి తీసుకెళ్లి అరెస్టులు చేయడం కేసులు పెట్టడం బెదిరించడం ఇటువంటి జరుగుతున్నప్పుడు ప్రశ్నించి అడిగే హక్కు లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎవరిని అడిగి హక్కులు లేకుండా చేస్తారా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేను ఒకటి అడుగుతున్నాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో రోడ్లు లేవు మంచినీటి సౌకర్యములో లేవు. బ్రిడ్జిలు లేవు ప్రజలు పండించిన కూరగాయలకు గిట్టుబాటు ధరలు లేవు. చదువుకున్న యువత యువతి లకు ఉద్యోగ అవకాశాలు లేవు. వలస కూలీలు వెళుతున్నారు వాళ్ళకే ఆపేది లేదు మద్యపాన నిషేధం అన్నారు అది చేయలేదు డీఎస్సీ ఉద్యోగం తీస్తామన్నారు అది చేయలేదు. సంవత్సరానికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. అది చేయలేదు. సిపిఎస్ రద్దు చేస్తామన్నారు. అది చేయలేదు. వీటన్నిటి కోసమే అడిగితే దాన్ని మీరు వ్యక్తిగత దూషణ కి దిగుతారా అయాన ఇంట్లో ఉన్న సతీమణి కూడ మీరు వదలరు. మీ పార్టీలో ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలు అటువంటివారు రాష్ట్ర ముఖ్యమంత్రి అటువంటివారు రాష్ట్ర పరిపాలన చేస్తే అదే నాయకులు మాట్లాడితే వీటికి ఏం చెప్పాలి వచ్చిన ప్రజలకు మీరు సభ ఉదేశించి ఏం మాట్లాడుతున్నారు. ఇది సరైనది కాదు. మరి ఇప్పటికైనా అటువంటి పదజాలలు వాడకుండా ఉంటే మంచిదని మనస్ఫూర్తిగా కోరుచున్నాం. ఈ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని అరకు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు డిమాండ్ చేస్తున్నాం. కార్యక్రమంలో బంగారు రామదాసు జనసేన పార్టీ అరకు నియోజకవర్గ నాయకుడు. కొన్నేడి లక్ష్మణరావు. దూరియా సాయిబాబా శ్రావణ్ పవన్ కోటేశ్వర్ పడాల్ ధనేశ్వరరావు చిన్నారావు చందు చిరంజీవి సురేష్ అరకు నియోజకవర్గం 6 మండల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సైనికులు పాల్గొన్నారు

# వైకాపాకు గుణపాఠం నేర్పడానికి ప్రజలు సిద్ధం

**కాకినాడ** వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశ పాలనను, దుర్మార్గపు చర్యలను ప్రజలు గమనిస్తున్నారని రానున్న 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు స్థానిక మెయిన్ రోడ్డు లోని వ్యాపార సముదాయాల వద్దకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి యొక్క కక్ష సాధింపు చర్యలను షాప్ వ్యాపారస్తులకు, కస్టమర్లకు వివరించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి పదవి చేపట్టిన నాటి నుండి రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలి కక్ష సాధింపు చర్యలే లక్ష్యంగా పెట్టుకున్నాడని, వైసీపీ అసమర్థ పాలనను ఎత్తిచూపుతున్న ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టులు చేస్తున్నాడని, దానిలో భాగంగానే సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నారా చంద్రబాబు నాయుడు పై కూడా ఎటువంటి ఆధారాలు లేని తప్పుడు కేసులు బనాయించడం జరుగుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపించిన విజనరీ కలిగిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని, విభజించబడిన ఆంధ్ర రాష్ట్రాన్ని సమర్థవంతంగా పాలించిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుట్రలు పన్నిన ప్రజలు మొత్తం గమనిస్తున్నారని, 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి తెగిన గుణపాఠం చెప్పి వైసిపి పార్టీని ఇంటికి పంపేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# చంద్రబాబు ప్రాణాలకు ముప్పుంది

## - టీడీపీ నేతల అందోళన

**విజయవాడ** రిమాండ్‌లో ఉన్న తమ పార్టీ అధినేత చంద్రబాబు ప్రాణాలకు ముప్పు తెచ్చే కుట్ర రాజమహేంద్రవరం జైల్లో జరుగుతోందని టీడీపీ నేతలు ఆరోపించారు. తక్షణం ఆయన్ను బయటి ఆస్పత్రులకు తరలించి.. ఉత్తమ చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ఆరోగ్య స్థితిపై ఆందోళనకర సమాచారం వ్యాప్తిలోకి రావడంతో ఆ పార్టీ ముఖ్య నేతలు కేంద్ర కార్యాలయంలో అత్యవసరంగా సమావేశమయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, సీనియర్ నేతలు కళావెంకట్రావు, నక్కా ఆనందబాబు, దేవినేని ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య, బొండా ఉమామహేశ్వరరావు, నెట్టెం రఘురాం, ధూళిపాళ్ల నరేంద్ర, పంచుమర్తి అనూరాధ, బుద్ధా వెంకన్న, పిల్లి మాణిక్యాలరావు, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. చంద్రబాబుపై తప్పుడు కేసు మోపి అక్రమంగా అరెస్టు చేశారు. 34 రోజులుగా రాజమహేంద్రవరం జైల్లో ఉన్న ఆయన ఆరోగ్య పరిస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తోందని కళావెంకట్రావు అన్నారు.రిమాండ్‌లో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని,డీహైడ్రేషన్‌కు గురవుతున్నారని చెప్పారు.

# ప్రభుత్వ డాక్టర్లపై నమ్మకం లేదు

**విజయవాడ** రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న చంద్రబాబు ఆరోగ్యంపై ఆయన కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జైల్లో చంద్రబాబు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. దీనిపై ఇప్పటికే చంద్రబాబు భార్య భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, కోడలు బ్రాహ్మణి ఆందోళన వ్యక్తంచేశారు.ఈక్రమంలో టీడీపీ నేత అచ్చెన్నాయుడు మాట్లాడుతు..చంద్రబాబు ఆరోగ్యం గురించి తమకు ఆందోళనగా ఉందని ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన డాక్టర్లపై తమకు నమ్మకం కోల్పోయామని..చంద్రబాబు వ్యక్తిగత డాక్టర్లతో వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు వయస్సుని, ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఎయిమ్స్ లేదా ప్రైవేట్ ఆస్పత్రికి తరలించాలని డిమాండ్ చేశారు.మరోవైపు చంద్రబాబు కుటుంబ సభ్యులు జైల్లో ఆయన ప్రాణాలకు ముప్పు ఉందని ఆరోపిస్తున్నారు.ఆయన ఉండే సెల్ అపరిశుభ్రంగా ఉందని అటువంటి చోట నిర్బంధించటం దారుణం అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. ఇది ఆయన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని..డాక్టర్లు కూడా ఆయన ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తంచేస్తున్నారని అన్నారు.

# భార్య హత్యకేసులో భర్తకు జీవిత ఖైదు

**మదనపల్లె** రామసముద్రం మండలంలో జరిగిన మహిళ హత్య కేసులో నిందితుడైన భర్తకు జీవిత ఖైదు విధించడం జరిగిందని అన్నమయ్య జిల్లా డిఎస్పీ కేశప్ప తెలిపారు. నేడు మదనపల్లె డిఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ శివాంజినేయులు ఉన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ 2015వ సంవత్సరం డిసెంబర్ 15వ తేదీన మర్రికుంట చెరువులో అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతదేహం లభ్యమైంది. పోలీసుల దర్యాప్తులో మదనపల్లె నందు కాపురముంటున్న రెడ్డమ్మను ఆమె భర్త విశ్వనాథ్ అనుమానంతో హత్య చేసినట్టు తేలిందన్నారు. ఈ కేసులో సరైన సాక్షాధారాలు కోర్టు ముందు పోలీసులు ఉంచడంతో ముద్దాయికి జీవిత ఖైదును మదనపల్లె రెండవ ఏడిజె కోర్టు న్యాయమూర్తి అబ్రహామ్ తీర్పు ఇవ్వడం జరిగిందని వివరించారు.

# కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం సాధ్యం

**మదనపల్లె** బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం, సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ నాయకుడు రెడ్డి సాహెబ్ తెలిపారు. నేడు మదనపల్లె కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు సురేంద్ర రెడ్డి, మీనాకుమారి, మహబూబ్ పీర్, మహ్మద్ రఫీ, మహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిసి ముఖ్యమంత్రులను నియమించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. బిజెపి కేవలం ఒక్క బిసి ముఖ్యమంత్రినే నియమించారని పేర్కొన్నారు. కావున ప్రజలు బిసిలకు ప్రాధాన్యత ఇస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు

# కాంగ్రెస్ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**జగిత్యాల** జగిత్యాల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ స్థానిక తహసిల్ చౌరస్తాలో దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత జనాభా ఉన్న మున్నూరు కాపు నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజకీయ పార్టీలను రాబోయే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించి మున్నూరుకపుల సత్తా ఏంటో చూపిస్తాం అని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు నాయకులు సమిండ్ల శ్రీనివాస్, ముసిపట్ల లక్ష్మీనారాయణ, రవి, సమిండ్లా రాజేష్, కొలగని సత్యనారాయన, కూతురు శేఖర్, ఉప్పు కిషన్, నీలి లింగయ్య, నరేష్, గదే కార్తిక్, తోట ప్రభు, కొమ్మెర మధుకర్, రాజు, చిట్ల సాయి తదితరులు పాల్గొన్నారు..

# మన చేతుల్లోనే దాగి ఉన్న ఆరోగ్యం

## - ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ మేరీ



**హైదరాబాద్ :** చేతుల అపరిశుభ్రత ప్రాణాల మీద తెస్తుందని, డయేరియా, న్యూమోనియా లాంటి వ్యాధులతో ఎంతోమంది చిన్నారులు కన్నుమూస్తున్నారని, సరైన అవగాహన చైతన్యం లేకపోవడం వల్ల, తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదని, చిన్న చిన్న జాగ్రత్తలతో వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకునే విసులుబాటు ఉన్నప్పటికీ నిర్లక్ష్యము కారణంగా పరిస్థితిని చేజారి పోతుందని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ మేరీ అన్నారు. అన్నం తినబోయే ముందు, మరుగుదొడ్లు వాడిని అనంతరము, బయటనుంచి ఇంట్లోకి వచ్చిన తర్వాత, చేతుల శుభ్రత విషయంలో నిర్లక్ష్యము చేస్తున్నారని, దీనివల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, రకరకాల ప్రమాదకర వ్యాధులను కేవలం చేతులను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దూరంగా పెట్టవచ్చు అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ మేరీ అన్నారు. ఈ సందర్భంగా లిల్లీ మేరీ మాట్లాడుతూ ఈ అలవాటును పాటించడం ద్వారా ఏటా 50 లక్షల మరణాలు తగ్గించవచ్చు అని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిందని, అందరూ చేతిశుభ్రత పై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని ఆదివారం ప్రపంచ చేతి శుభ్రత దినోత్సవ సందర్భంగా భిన్న అంశాలతో ప్రత్యేక కథనం.

**చిన్నపిల్లలతో తస్మాత్ జాగ్రత్త:** పిల్లల్లో న్యూమోనియా, ఇతర శ్వాసకోశ వ్యాధులకు ప్రధాన కారణం శుభ్రత పాటించకపోవడం, నెలలు నిండని శిశువులు, అప్పుడే పుట్టిన పిల్లలను తాకేముందు తల్లిదండ్రులు ఇతరులు తప్పనిసరిగా శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. ముఖ్యంగా చేతులను సబ్బుతో కడుక్కున తర్వాతే శిశువులను తాకాలి. పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, అవయవ మార్పిడి చేసుకున్న వారిలో మిగతా వారితో పోలిస్తే వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. ఇలాంటివారు శుభ్రత విషయంలో నిర్లక్ష్యం చేస్తే తేలికగా వ్యాధులు దాడి చేసేందుకు అవకాశం ఇచ్చినట్టే. చేతులను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా 25% వరకు న్యూమోనియా ఇతర శ్వాసకోశ వ్యాధులను నివారించవచ్చని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ మేరీ పేర్కొన్నారు.

**ఆషామాషీగా వద్దు:** అత్యధికులు చేతి శుభ్రతను ఆషామాషీగా తీసుకుంటున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి . కేవలం నీటితో కాకుండా సబ్బు, లేదంటే యాంటీ బ్యాక్టీరియల్ లోషన్ ఉపయోగించాలని సూచిస్తున్నారు. నగరంలో 100% ఇళ్లలో సబ్బు వినియోగంలో ఉంది. స్నానానికి, దుస్తులు ఉతకడానికి, వంటపాత్రలో కడగటానికి వాడుతున్నారు. పాత్రలు కడగటానికి సాధారణంగా 30% కంటే తక్కువ మంది మాత్రమే చేతులను కడుక్కునేందుకు సబ్బు లేదా యాంటీ బ్యాక్టీరియాల్ ఉత్పత్తులు వాడుతున్నారని లిల్లీ మేరీ అన్నారు. మరుగుదొడ్లు ఉపయోగించాక సబ్బుతో చేయి కడుక్కొని ఫలితంగా వైరల్ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ గురవుతున్నారని, ఒకరికి సోకితే మిగతా కుటుంబ సభ్యులకు అది వ్యాపిస్తుందని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ మేరీ పేర్కొన్నారు.

**వ్యాధులకు హేతువు:** మన చెయ్యి ఎన్నో బ్యాక్టీరియా, వైరస్లకు నిలయం. నిత్యం ఏదో ఒక పనిలో నిమగ్నమవుతుంటాము. రకరకాల వస్తువులను తాకుతుంటాము. మరుగుదొడ్లను వినియోగిస్తుంటాము. ఈ క్రమంలో అనేక రకాల బ్యాక్టీరియా, వైరస్లు, చేతి వేళ్ళు, ముంచేయి గోళ్ళలో, నివాసమును ఏర్పాటు చేసుకుంటాయి. ఎప్పటికప్పుడు సబ్బు లేదా యాంటీ బ్యాక్టీరియాలోషన్ తో శుభ్రం చేసుకోవాలి. అలా కాకుండా అవే చేతులతో నోరు, కళ్ళు, ముక్కు, పెదవులను తాకటం వల్ల వ్యాధుల సోకే ప్రమాదం ఉంది. ప్రధానంగా వ్యక్తిగత శుభ్రత పాటించనందునే డయేరియా, న్యూమోనియా, టైఫాయిడ్ కలరా స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు నగరంలో పెరుగుతున్నాయి. వైరస్ బ్యాక్టీరియా క్రిములు ఇనీదుకు కారకాలు. ఒకరి నుంచి వేరొకరికి వేగంగా ఇవి విస్తరిస్తాయి. స్వైన్ ఫ్లూ తో బాధపడే వారు తుమ్మి నా, దగిన ఆ వైరస్ సమీపంలో ఉండే వస్తువుల పైకి చేరుతుంది. అక్కడ చేతులు వేసిన సమయంలో శరీరంలోకి చేరుతుంది. ఇక ఆహారం తినడానికి ముందు, వడ్డించేటప్పుడు, చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. లేదంటే చేతిలో వైరస్ ఉంటే ఆహార పదార్థాల మీద వ్యాపించిం, అతిసారము లాంటి అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది.

**ఇవి వాడాలి:** ఈ సందర్భంగా లిల్లీ మేరీ మాట్లాడుతూ చేతుల శుభ్రతకు నీళ్లు, సబ్బు, శానిటైజర్ల వాడకంతో బ్యాక్టీరియా క్రిములను 60 శాతం వరకు తొలగించే అవకాశం ఉంది. అలాగే రసాయనాలు ఎక్కువగా లేని సభ్యులు వినియోగించి చేతులు కడుక్కోవడం మంచిది. సున్నిపిండి, పసుపు, వేడి నీళ్లు, నిమ్మకాయ రసం మిశ్రమము, కలబంద, తేయాకు, పొద్దుతిరుగుడు నూనెలతో తయారైన శానిటైజర్లు వాడితే చాలా మంచిదని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ మేరీ తెలిపారు.

# ప్రైవేటు బస్సు, స్కూలు వ్యాన్ ఢీ

## - విద్యార్థులు సురక్షితం

**పాలకొల్లు** పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు లోని శ్రీరామ్ స్కూల్ బస్సును హైదరాబాద్ ఆరంజ్ ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు వెనకనుంచి ఢీకొట్టడంతో ఘోర ప్రమాదం తప్పింది. పూలపల్లి వద్ద జరిగిన ఈ ప్రమాదంలో స్కూలు బస్సులో 42 మంది విద్యార్థులు ప్రయాణిస్తున్నారు. అయితే ప్రమాదంలో విద్యార్థులు సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ కు గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# తారక 'రాముడి'కి పట్టాభిషేకంజరిగేనా.?

సీఎంగా చేసే విషయంలో వెనుకడుగు వేస్తున్నారని అంటున్నారు. తన అధికారం కోసం పార్టీలో ఎంతో మందిని బలిచేసిన విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నారు. తన అవసరం కోసం అనే కమందిని పార్టీలో చేర్చుకున్న కేసీఆర్ తర్వాత వారిని కూరలో కరివేపాకులా తీసివేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. తాజాగా కేటీఆర్‌కు అధికారం అప్పగిస్తే తాన ఖాళీగా కూర్చోవాల్సి వస్తుందన్న ఆలోచనతోనే సొంత కొడుకును సైతం అధికారంపై ఆశపెడుతూనే వస్తున్నారు.

**ఈసారైనా పట్టాభిషేకం జరిగేనా**

తాజాగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వచ్చింది. నవంబర్ 3న నోటిఫికేషన్ రానుంది. 30 ఎన్నికలు జరుగుతాయి. డిసెంబర్ 3న ఫలితాలు ప్రకటిస్తారు. అయితే ఈసారి తమ సీఎం అభ్యర్థి కేసీఆర్ అని కేటీఆర్ పదే పదే చెబుతున్నారు. ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సీఎంగా ప్రమాణం చేస్తారని బల్లగుద్ది మరీ చెబుతున్నారు. అయితే ఈ మాటల వెనుక ఆంతర్యం వేరే ఉందన్న అభిప్రాయం పొలిటికల్ సర్కికల్స్‌లో వ్యక్తమవుతోంది. గతంలో యూపీలో సమాజ్‌వాదీ పార్టీ మాజీ అధినేత ములాయన్‌సింగ్‌తో విస్తృతంగా ప్రచారం చేయించిన పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన అఖిలేష్‌యాదవ్ తర్వాత తండ్రిని తప్పించి తాను గద్దెనెక్కి కూర్చున్నారు. ఈసారి కేటీఆర్ కూడా ఆదే చేస్తారని ప్రచారం జరుగుతోంది.

**కేసీఆర్‌పై నమ్మకం లేకనే**

సీఎం కేసీఆర్ అధికారం కోసం ఎవరినైనా బలిచేస్తారు అనేది జగమెరిగిన సత్యం. చివరకు కుటుంబ సభ్యులను ఇందుకు అతీతులు కారు. ఐదేళ్లుగా కేటీఆర్‌ను సీఎం పీటం ఊరిస్తోంది. కానీ కేసీఆర్ ఛాన్స్ ఇవ్వడం లేదు. ఈసారి ఛాన్స్ ఇస్తారని చూడకుండా ఛాన్స్ తీసుకోవాలని చూస్తున్నారు కేటీఆర్. ఎన్నిల ఫలితాలు వెలువడిన వెంటనే మెజారిటీ ఆధారంగా గద్దెను ఎక్కాలనుకుంటున్నారు.

**కేటీఆర్ నే సీఎం చేయాలనుకుంటున్న కేసీఆర్**

ఇదిలా ఉంటే కేసీఆర్ కూడా 2023 ఎన్నికల తర్వాత కేటీఆర్‌ను సీఎం చేయాలని భావిస్తున్నారని తెలుస్తోంది. 2024 లోక్‌సభ ఎన్నికల వరకు తాను సీఎంగా ఉండి తర్వాత కేంద్రంలో ఏర్పడే ఎన్డీఏ సర్కార్‌లో చే రాలని నిర్ణయించారని సమాచారం. కేంద్రంలో చేరిన తర్వాత మంత్రి పదవి తీసుకుని, తెలంగాణ సీఎం కుర్చీలో కేటీఆర్‌ను కూర్చోబెడతారని తెలుస్తోంది. ఈమేరకు పార్టీ వర్గాలు కూడా చర్చించుకుంటున్నాయి. కేంద్రంలో తనతోపాటు కవితకు పదవి తీసుకోవాలని కేసీఆర్ భావిస్తున్నారని సమాచారం. ఏది ఏమైనా తారక రాముడు ఈసారి సీఎం కావడం కాయం అని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ప్రగతి భవన్ నుంచి కూడా లీకులు వస్తున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఓటు వేస్తే పోహా, జిలేబీ ఉచితం

ఇండోర్‌లోని ఫుడ్ హబ్ '56 దుకాన్' ఆవరణలో ఉన్న షాపుల యజమానులు ఈ వినూత్న ఆఫర్‌ను ప్రకటించారు. ముందుగా ఓటు వేసి వేలికి సిరా చూపించిన వారికి ఉచితంగా పోహా, జిలేబీ అందజేస్తామని వివరించారు. ఈ ఆఫర్ పోలింగ్ రోజు ఉదయం 9 గంటల వరకు వర్తిస్తుందని యజమానుల సంఘం స్పష్టం చేసింది.ఓటింగ్ శాతాన్ని పెంచేందుకే ఈ ఆఫర్ ప్రకటించినట్లు 56 దుకాన్ ట్రేడర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుంజన్ శర్మ తెలిపారు. పరిశుభ్రతలో దేశంలోనే అగ్రగామిగా ఉన్న ఇండోర్ ను ఓటింగ్ శాతంలోనూ అగ్రస్థానంలో నిలిపేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నామని వివరించారు.ఓటింగ్ రోజు నిర్దేశిత సమయం తర్వాత ఓటు వేసే వారికి 10 శాతం రాయితీ లభిస్తుందని తెలిపారు. ఇండోర్ అర్బన్‌లో ఐదు అసెంబ్లీ స్థానాలు ఉండగా, 2018లో 14.72 లక్షల మంది ఓటర్లలో 67 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసారి 15.55 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. నవంబర్ లో మధ్యప్రదేశ్ తో పాటు రాజస్థాన్, చత్తీస్ గఢ్, మిజోరాం, తెలంగాణలో కూడా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలను డిసెంబర్ 3న ప్రకటించనున్నారు. మధ్యప్రదేశ్ లో ఆఫర్ పెట్టినట్లుగానే తెలంగాణలో కూడా అలాంటి ఆఫర్ పెడితే బాగుంటుందని సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# కాంగ్రెస్ గెలుపు గుర్రాల జాబితా సిద్ధం

## 70 అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులు

తెలంగాణలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాలకు పార్టీ అభ్యర్థులను కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఖరారు చేసిందని ఆ పార్టీ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ కె మురళీధరన్ చెప్పారు. అక్టోబర్ 18న ప్రారంభమయ్యే పార్టీ బస్సుయాత్రలోపే ఈ అభ్యర్థుల ఎంపికను పూర్తి చేయనున్నట్ల తెలిపారు. ఈ సందర్భంగా మురళీధరన్ పొత్తుల గురించి కూడా ప్రస్తావించారు. సీపీఐ, సీపీఎంలతో పొత్తు చర్చలు కొనసాగుతున్నాయని, ఆ చర్చలు శనివారంలోపు ముగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆ చర్చల అనంతరం మిగిలిన అభ్యర్థుల జాబితాను సిద్ధం చేసేందుకు కేంద్ర ఎన్నికల కమిటీ మళ్లీ సమావేశమవుతుందని ఈ సందర్భంగా చెప్పుకోచ్చారు. అయితే, కాంగ్రెస్ పార్టీ తొలి అభ్యర్థుల జాబితాను రూపొందించేందుకు స్క్రీనింగ్ కమిటీ సుదీర్ఘంగా నాలుగు గంటలపాటు సమావేశం నిర్వహించిందని తెలుస్తోంది.

## సిపిఎం, సిపిఐ పార్టీలకు సీట్లు

అయితే, ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ పొత్తులపై త్వరలో ఓ నిర్ణయం తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ముందునుంచే చెబుతున్నట్లుగానే సిపిఎం, సిపిఐ పార్టీలతో పొత్తుకు సిద్ధమవుతుంది. ఈ విషయంపై కాంగ్రెస్ నేత వేణుగోపాల్ వామపక్షాల నాయకులతో మాట్లాడుతున్నట్లు తెలుస్తోంది. ఆ పార్టీలకు నాలుగు సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అయితే మరో రెండు స్థానాలు కావాలంటూ కమ్యూనిస్టులు పట్టుబడుతున్నారని తెలిసింది. ఇందులో భాగంగానే మరోసారి వామపక్షనాయకులతో చర్చలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా మరో రెండు మూడు రోజుల్లో ఈ విషయంపై స్పష్టత రానున్నది.

# ఎంగిలిపూల బతుకమ్మ

**- బతుకమ్మ పూల కోసం పొలాలు గట్ల వెంట యువత**

**- ఆడపడుచులు రాకతో కలకలలాడుతున్న గ్రామాలు**

**తాండూర్** మహిళలకు అత్యంత ప్రాధాన్యత కలిగిన పండుగ బతుకమ్మ పండుగ నేడు ప్రారంభం కానున్న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజులు పూజలు అందుకుని సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో ఉంటున్న ఆడబిడ్డలు గ్రామాల్లోని తమ తమ ఇళ్లకు చేరుకొని సందడి చేస్తున్నారు.తాండూర్ మండలం లోని వివిధ గ్రామాల్లో బతుకమ్మ పండుగ సంబరాల కోసం ఆయా గ్రామాల విధుల్లలో, చెరువుల, వద్ద దేవాలయాల వద్ద పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించారు.ప్రకృతితో మమేకమయ్యే గ్రామీణ జీవనానికి ప్రతీక బతుకమ్మ పండుగ. రోజుకో రీతిలో పూలను పేర్చి, ఆట పాటలతో అమ్మను కొలిచే ఈ పండుగకు తెలంగాణ యావత్తూ పూల వనంలా మారిపోతుంది. ప్రతి సంవత్సరం భాద్రపద అమావాస్య రోజున బతుకమ్మ వేడుకలు మొదలవుతాయి.

మహాలయ అమావాస్యగా, పితృ అమావాస్యగా పేర్కొనే ఈ రోజును తెలంగాణలో 'పెత్రామస' అని వ్యవహరిస్తారు. బతుకునిచ్చే తల్లిగా గౌరీ దేవిని 'బతుకమ్మ' పేరుతో ఆరాధిస్తారు. ముందు రోజే పూలను కోసి తెచ్చి, నీళ్ళలో వేస్తారు. మరుసటి రోజు వాటితో బతుకమ్మను అలంకరిస్తారు. అందుకే... తొలి రోజు బతుకమ్మను 'ఎంగిలిపూల బతుకమ్మ' అంటారు. పూలతో చక్కగా బతుకమ్మను పేర్చి, తమలపాకులు ఉంచి, పసుపుతో తయారు చేసిన బతుకమ్మను దానిపై పెట్టి పూజలు చేస్తారు. తొమ్మిది రోజులు సాగే ఈ వేడుకల్లో రకరకాల ప్రసాదాలను బతుకమ్మకు నివేదిస్తారు.ఈ రోజు ఉదయమే యువకులు బతుకమ్మకు ప్రధాన పూవుగా భావించే తంగేడు పూత కోసం అడవులకు వెళ్లారు. రోడ్ల వెంట చూసినా పొలాలు చేలకల్లో చూసిన యువకులే కనిపించారు. తంగేడు బుర్ర ,తంగేడు, టేకు గునుగు పూలను పెద్ద ఎత్తున సేకరించి బతుకమ్మలను పెద్ద ఎత్తున అలంకరించి తయారు చేస్తారు. బతుకమ్మ పండుగ ప్రారంభం కావడంతో పండుగ వాతావరణం పూర్తిగా గ్రామాల్లో కనిపించింది . పచ్చటి పంట పొలాలు నిండిన చెరువులు రంగురంగుల పూలతో గ్రామ సీమలు ఎంతో అందంగా కనిపిస్తున్నాయి. వీటికి తోడు ఆయా చెరువుల వద్ద వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక దగ్గర చేర్చి సాయంత్రం నాలుగు గంటల నుండి అక్కడికి చేరుకుని మహిళలు వివిధ రకాల పాటలతో ఆటలతో కోలాటాలతో సందడి చేయనున్నారు. ఏది ఏమైనా సకల శుభాలనిచ్చే ప్రకృతి పండగ బతుకమ్మ పండుగ ఆనందోత్సవాల మధ్య జరగనుంది .బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలందరికీ ప్రజాక్రాంతి తెలుగు దినపత్రిక శుభాకాంక్షలు తెలుపుతుంది.

# చంద్రయాన్ 3 సక్సెస్‌కి గుర్తుగా ఆగస్టు 23న నేషనల్ స్పేస్ డే

సగర్వంగా ఎగిరింది. భారత్ నింగిని జయించింది. ఇస్రో చేపట్టిన చంద్ర మండల యాత్ర విజయ తీరాలకు చేరింది. దిగ్విజయమైంది. ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్ 3 మాడ్యుల్ చందమామ దక్షిణధృవంపై అడుగు మోపింది ఆ రోజే. రోవర్‌లో లేజర్ ఇండ్యూస్డ్ బ్రేక్‌డౌన్ స్పెక్ట్రోస్కోపీ (లిబ్స్), ఆల్ఫా పార్టికల్ ఎక్స్-రే స్పెక్ట్రోమీటర్‌ను పేలోడ్స్‌గా పంపించారు శాస్త్రవేత్తలు. విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్, ఇండియన్ లూనార్ సెస్మిక్ యాక్టివిటీ, రేడియో అనాటమీ ఆఫ్ మూన్ బౌండ్ హైపర్ సెన్సిటివ ఇయానోస్ఫియర్, లేజర్ రెట్రోరెఫ్లెక్టర్, చంద్రాస్ సర్ఫేస్ థర్మోఫిజికల్ ఎక్స్‌పరిమెంట్ వంటి పేలోడ్స్ కీలక డేటాను సేకరించిన విషయం తెలిసిందే. ఈ ప్రయోగం ద్వారా చంద్రుడికి సంబంధించిన కీలక సమాచారన్ని సేకరించింది ఇస్రో. చందమామ దక్షిణ ధృవంపై రసాయన, ఖనిజ నిల్వలు భారీగా ఉన్నట్లు గుర్తించింది. ప్రత్యేకించి- సల్ఫర్ నిల్వలు భారీగా ఉన్నట్లు నిర్ధారించింది. మనిషి జీవించడానికి అవసరమైన ఆక్సిజన్ సైతం ఉందనే విషయాన్ని ఇస్రో నిర్ధారించింది ఈ ప్రయోగం ద్వారానే.ఆక్సిజన్, సల్ఫర్, అల్యూమినియం, క్యాల్షియం, ఐరన్, క్రోమియం, టైటానియం, ఆక్సిజన్ నిల్వలు ఉన్నాయని లిబ్స్ పేలోడ్ గుర్తించినట్లు ఇస్రో తెలిపింది. అత్యధిక శక్తి గల లేజర్ కిరణాలను లిబ్స్ ప్రసారం చేయగలదు. చంద్ర శిలలు, లేదా మట్టి లక్షణాలను తెలుసుకోవడానికి లిబ్స్‌ను వినియోగించింది ఇస్రో. చంద్రయాన్ 3 విజయానికి గుర్తుగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాన్ని తీసుకుంది. చంద్రయాన్ 3 జాబిల్లిపై అడుగుపెట్టిన రోజైన ఆగస్టు 23వ తేదీని జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించిది. ఇకపై ప్రతి సంవత్సరం కూడా ఆ రోజునాడు ప్రత్యేకంగా సైన్స్ ఎగ్జిబిషన్లు, సెమినార్లను నిర్వహించాల్సి ఉంటుందని తెలిపింది.ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ పర్సనల్ డిపార్ట్‌మెంట్ అదనపు కార్యదర్శి సంధ్యా వేణుగోపాల్ శర్మ ఓ నోటిఫికేషన్‌ను జారీ చేశారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కూడా విద్యాసంస్థలు, కళాశాలలు, యూనివర్శిటీల్లో అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉంటుందారోజున. దీనివల్ల యువతలో స్పేస్ పట్ల మరింత అవగాహన ఏర్పడుతుందని పేర్కొన్నారు.

ఆస్పత్రి బాత్రూంలో ప్రసవం

బాత్రూంలోకి వెళ్లి ప్రసవించింది. ఈ అమానవీయ ఘటన మధ్యప్రదేశ్‌లో చోటు చేసుకుంది. మధ్యప్రదేశ్?లోని షాపూర్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణం జరిగింది. మానవత్వానికే మచ్చ తెచ్చే విధంగా ఆస్పత్రి సిబ్బంది ప్రవర్తించారు. ఆస్పత్రిలో గర్భిణీకి డెలివరీ చేయకపోవడంతో చివరికి ఆమె వెళ్లి బాత్రూంలో బిడ్డకు జన్మనిచ్చింది. ఆ గర్భిణీకి ఎయిడ్స్ ఉందనే కారణంతోనే ఆస్పత్రి సిబ్బంది.. ప్రసవం చేసేందుకు నిరాకరించారని బాధిత మహిళ తరఫు బంధువులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఈ సంఘటన తీవ్ర వివాదాస్పదంగా మారింది.అయితే ఈ ఘటనపై ఆస్పత్రి డాక్టర్లు, యాజమాన్యం స్పందించింది. వారు చెప్పే విషయం మాత్రం మరోలా ఉంది. డెలివరీ కోసం ఆస్పత్రికి వచ్చిన మహిళకు హెచ్?ఐవీ ఎయిడ్స్ ఉన్నట్లు మొదట్లో తమకు తెలియదని డాక్టర్లు, వైద్య సిబ్బంది తెలిపారు. పరీక్షలు నిర్వహించాక హెచ్‌ఐవీ ఉన్నట్లు తేలిందని దీంతో ఆమెను వెంటనే మెటర్నిటీ ట్రామా సెంటర్‌లో చేర్పించినట్లు చెప్పారు. అయితే ఆమె ఆ వార్డు వెనక నుంచి బయటికి వెళ్లి బాత్రూంలో ప్రసవించిందని ఆస్పత్రి సూపరింటెండెంట్ సీత్యా నాయక్ పేర్కొన్నారు. అసలు హెచ్‌ఐవీ ఉందని ఆ గర్భిణీకి ప్రసవం చేయమని తాము చెప్పలేదని తెలిపారు. ఇంతలోనే ఆ మహిళ ఇలా బాత్రూంలో శిశువుకు జన్మనిచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుతం బిడ్డను, తల్లిని వేర్వేరుగా ఉంచినట్లు చెప్పారు. ఇదిలా ఉంటే వైద్యులు అన్ని రకాల చర్యలు తీసుకుంటూ ప్రోటోకాల్ పాటిస్తున్నారని ఆస్పత్రి వర్గాలు పేర్కొంది. మహిళకు చికిత్స చేసిన వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలకు హెచ్‌ఐవీ సంక్రమణ నుంచి రక్షణ కోసం టీకాలు కూడా ఇచ్చినట్లు వివరించారు.

# ప్రవళిక ఆత్మహత్య కేసులో బిగ్ ట్విస్ట్

ఆత్మహత్య చేసుకుందంటూ వార్తలు రావటంతో ఒక్కసారిగా నిరుద్యోగుల ఆగ్రహం బయటికి వచ్చింది. అయితే ప్రవళిక ఆత్మహత్యకు కారణం గ్రూప్-2 పరీక్ష వాయిదా పడటం కాదని ప్రేమ వ్యవహారం వల్లే ఆమె సూసైడ్ చేసుకుందని సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర రావు వెల్లడించారు. అందుకు సంబంధించిన ఆధారాలు కూడా సేకరించినట్టు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా బిక్కాజిపల్లి గ్రామానికి చెందిన ప్రవళిక 15 రోజుల క్రితమే గ్రూప్స్ కోచింగ్ కోసం హైదరాబాద్‌కు వచ్చి ఆశోక్ నగర్‌లోని ప్రైవేట్ హాస్టల్‌లో చేరినట్టు పోలీసులు తెలిపారు. అయితే అంతకు ముందే ప్రవళిక కోస్గి మండలానికి చెందిన శివరామ్ రాథోడ్ అనే యువకుడిని ప్రేమించిందని తెలిపారు. కాగా ప్రవళికను శివరామ్ మోసం చేసి వేరే అమ్మాయితో ఎంగేజ్ మెంట్ చేసుకున్నాడు. దీంతో ప్రవళిక తీవ్ర మనస్తాపానికి గురైంది. ఈ కారణంగానే ప్రవళిక ఆత్మహత్య చేసుకుందని డీసీపీ తేల్చేశారు.అయితే శుక్రవారం ఉదయం (అక్టోబర్ 13న) శివరామ్‌ను ప్రవళిక కలిసిందని ఇద్దరూ కలిసి బాలాజీ దర్శన్ హోటల్లో టిఫిన్ కూడా చేసినట్టు చెప్పారు డీసీపీ. అందుకు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజీ కూడా తమకు లభించిందని చెప్తున్నారు. అయితే శివరామ్, ప్రవళిక ప్రేమ వ్యవహారం తల్లిదండ్రులకు కూడా తెలుసని వివరించారు. గతంలో శివరామ్‌ను ఆమె తల్లిదండ్రులు మందలించారు కూడా. అయితే వీళ్లిద్దరికి మధ్య జరిగిన వాట్సప్ చాటింగ్స్ కూడా లభ్యమైనట్టు పోలీసులు తెలిపారు. ఆ చాటింగ్‌లోనే శివారామ్‌కు వేరే అమ్మాయిని పెళ్లి చేసుకుంటున్నాట్టు గుర్తించినట్టు తెలిపారు. ప్రవళిక ఆత్మహత్య చేసుకునే ముందు చివరి కాల్ కూడా శివరామ్‌తోనే మాట్లాడినట్టుగా చెప్తున్నారు పోలీసులు. అయితే గ్రూప్స్ కోచింగ్ కోసం వచ్చిన ప్రవళిక ఒక్క ఎగ్జామ్ కూడా రాయలేదని స్పష్టం చేశారు. సూసైడ్ నోట్‌లో కూడా తమ అమ్మకు అన్యాయం చేస్తున్నట్టుగానే రాసుకొచ్చిందని ఎక్కడా పరీక్షల గురించి ప్రస్తావించలేదని పోలీసులు క్లారిటీ ఇచ్చారు.అయితే ప్రవళిక రూమ్‌మెట్ కూడా ఈ విషయాన్ని ముందు నుంచి చెప్తోందని తెలిపారు. ఆమె పరీక్షల వల్ల కాదు పర్సనల్ రీజన్ వల్లే ఇలా చేసుకుందని కొన్ని రోజులుగా ఆమె బాధపడుతోందని చెప్తున్నట్టు పోలీసులు తెలిపారు. అయితే ఈ విషయాన్ని అభ్యర్థులు ఎవరూ పట్టించుకునే స్థితిలో లేదని తెలిపారు. ఓ ఘటన జరిగినప్పుడు పూర్వాపరాలు పూర్తిగా తెలుసుకున్న తర్వాతే ఓ నిర్ణయానికి రావాలని పోలీసులు సూచిస్తున్నారు. ఎవరో ఏదో చెప్పారని కోపోద్రిక్తులు కావొద్దని విచక్షణతో ఆలోచించాలని అభ్యర్థులకు సూచిస్తున్నారు. ప్రవళిక విషయంలో మాత్రం పక్కాగా ప్రేమ వ్యవహారమే కారణమని అందుకు సంబంధించిన సాంకేతిక ఆధారాలు సేకరించే పనిలో పడ్డామని చెప్తున్నారు పోలీసులు. అన్ని ఆధారాలు సేకరించిన తర్వాత శివరామ్‌ను కూడా అదుపులోకి తీసుకుని కఠిన చర్యలు తీసుకుంటామని చెప్తున్నారు పోలీసులు.

# విశాఖ నుంచే పాలన నిర్ణయంలో మార్పు

సీఎం జగన్ విశాఖలో పాలన ప్రారంభించేందుకు సిద్దం అవుతున్నట్లు ప్రచారం సాగింది. వారంలో రెండు రోజులు విశాఖ నుంచి పాలన కొనసాగించేందుకు వీలుగా ఏర్పాట్లు ప్రారంభించారు.

## వచ్చే నెలకు వాయిదా

అయితే, తాజాగా ఈ ముహూర్తం వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఇదే అంశాన్ని వైసీపీ ఉత్తరాంధ్ర ఇంఛార్జ్ వైవీ సుబ్బారెడ్డి కీలక విషయాలను వెల్లడించారు.ముఖ్యమంత్రి జగన్ అక్టోబర్ లేదా నవంబర్ లో విశాఖకు వస్తారని చెప్పుకొచ్చారు. సీఎంతో పాటుగా వచ్చే అధికారులకు విశాఖలో వసతులు సమకూర్చాల్సి ఉందని చెప్పారు. వీటి కోసం ఒక కమిటీని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తించారు. ఈ కమిటీ అన్ని పరిశీలించి..పూర్తి స్థాయిలో నివేదిక ఇస్తుందని వివరించారు. కమిటీ చేసే సూచనలకు అనుగుణంగా పనులు మొదలవుతాయని సుబ్బారెడ్డి వెల్లడించారు. దీని ద్వారా.. ఈ నెలలో ముఖ్యమంత్రి జగన్ విశాఖ నుంచి పాలన ప్రారంభించే అవకాశం లేదనే అంశం పైన స్పష్టత వచ్చింది. నవంబర్ లేదా డిసెంబర్ లో విశాఖ నుంచి పాలన ప్రారంభం అయ్యే అవకాశం ఉందని తాజా అంచనాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఎన్నికల కార్యాచరణ

ముఖ్యమంత్రి జగన్ ఇప్పటికే ఎన్నికల సమరశంఖం పూరించారు. ప్రతీ వర్గం..అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి తమ విధానమని చాటారు. దీంతో పాటుగా ఎన్నికల వరకు పార్టీ కేడర్ కు కార్యాచరణ నిర్దేశించారు. పార్టీ నేతలు ఈ నెల 26వ తేదీ నుంచి బస్సు యాత్ర ప్రారంభించనున్నారు.

ఎన్నికలకు సిద్ధం అవుతున్న వేళ విశాఖ నుంచి పాలన ప్రారంభించటం ద్వారా రాజకీయంగానూ పై చేయి సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. అయితే, పాలనా పరంగా అనుసరించాల్సిన విధి విధానాల్లో భాగంగా అధికారుల కమిటీ నివేదిక ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగానే ఈ మార్పు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# నిలకడగా చంద్రబాబు ఆరోగ్యం

**రాజమండ్రి (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆయన యాక్టివ్ గా ఉన్నారని వైద్యులు తెలిపారు. చంద్రబాబు ప్రస్తుతం 67 కేజీల బరువు ఉన్నారని, ఆయనకు అన్ని రకాల పరీక్షలు చేశామని డాక్టర్ శివకుమార్ తెలిపారు. రాజమండ్రి సెంట్రల్ జైల్ కాన్ఫరెన్స్ హాల్లో చంద్రబాబు ఆరోగ్యంపై జైళ్లశాఖ కోస్టల్ ఏరియా డీఐజీ రవికిరణ్, ఎస్పీ జగదీష్, డాక్టర్ల టీమ్ కలిసి శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రెస్ మీట్ లో పలు విషయాలు వెల్లడించారు. చంద్రబాబు ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆయన బీపీ నిలకడగా ఉందన్నారు. చంద్రబాబుకు ఎలాంటి స్టెరాయిడ్స్ ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. ఆయనను ఆసుపత్రికి తరలించాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఎవరికైనా డీహైడ్రేషన్ వచ్చే అవకాశం ఉందన్నారు. చంద్రబాబు పర్సనల్ డాక్టర్లను సంప్రదించిన తరువాతే ఆయనకు ట్రీట్మెంట్ ఇచ్చామని డాక్టర్ శివకుమార్ పేర్కొన్నారు. చంద్రబాబును పరీక్షించాలని టీమ్ ను ఏర్పాటు చేస్తే వెళ్లి పరీక్షలు చేసినట్లు డాక్టర్ శివకుమార్ తెలిపారు. హ్యుమిడిటీ వల్ల రాషెస్ ఉన్నాయి. బ్లడ్ శాంపిల్స్ తీసుకుని టెస్టులు చేయగా.. షుగర్ కంట్రోల్ లో ఉంది. బీపీ నిలకడగా ఉందని, ఆయన యాక్టివ్ గా ఉన్నారని తమతో మామూలుగానే మాట్లాడారని చెప్పారు. చల్లని ప్రదేశంలో ఉంచాలని వస్తే జైలు అధికారులకు వివరాలు చెబుతామన్నారు. నిజంగా అవసరమైతే చల్లగా ఉండే వాతావరణంలో ఉంచాలని కచ్చితంగా సూచిస్తాం. ఒకటే మేషీన్లతో పరీక్షిస్తున్నట్లు తెలిపారు. గతంలో హెల్త్ పరిస్థితి, రికార్డ్స్ ఏంటో తమకు తెలియదన్నారు. చంద్రబాబు ఆరోగ్యానికి సంబంధించి నివేదికలో కొన్ని లైన్లు బ్లాక్ చేశామని, అది ఆయన వ్యక్తిగత విషయాలు కనుక వెల్లడించలేదన్నారు. కొన్ని విషయాలకు ప్రైవసీ ఉంటుందని, వాటిని వెల్లడించాలని ఒత్తిడి తీసుకురావద్దని కోరారు. డాక్టర్లు ఇచ్చిన రిపోర్టును జైలు అధికారులు పాటిస్తామన్నారు. తాను వాడే మందులు చంద్రబాబు చూపించారని, అన్ని పరిశీలించిన తరువాతే మెడిసిన్ వాడామన్నారు. చంద్రబాబుకు ఎలాంటి స్టెరాయిడ్స్ ఇవ్వడం లేదని లోకేష్ చేసిన ఆరోపణలపై వివరణ ఇచ్చారు. డీహైడ్రేషన్ కారణంగా గుండె సంబంధిత సమస్యలు వస్తాయని చంద్రబాబు వ్యక్తిగత డాక్టర్లు చెబుతున్నారని మీడియా అడగగా.. ఈ వాతావరణంలో ఎవరికైనా డీహైడ్రేషన్ కు గురయ్యే అవకాశం ఉంది కనుక చల్లని వాతావరణంలో ఆయనను ఉంచాలని సూచించామని తెలిపారు. చంద్రబాబు వయసు గురించి తాము మాట్లాడలేమని, కనుక మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి చికిత్స కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. చెమట కారణంగా దురద వస్తుందని, రాషెస్ ఎవరికైనా వస్తాయన్నారు.

## చంద్రబాబుకు చికిత్స అందిస్తున్న వైద్యులు వీరే

డా. మార్కండేయులు అసోసియేట్ ప్రొఫెసర్ ( డిపార్ట్ మెంట్ ఆఫ్ జనరల్ మెడిసిన్), డా. శివకుమార్ అసోసియేట్ ప్రొఫెసర్ ( డిపార్ట్ మెంట్ ఆఫ్ జనరల్ సర్జరీ), డా. సునితా దేవి అసిస్టెంట్ ప్రొఫెసర్ ( డిపార్ట్ మెంట్ ఆఫ్ డెర్మటాలజీ), డా. మహేంద్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ ( డిపార్ట్ మెంట్ ఆఫ్ అనస్తీషియాలజీ), డా. హిమజ అసోసియేట్ ప్రొఫెసర్ ( డిపార్ట్ మెంట్ ఆఫ్ పాథాలజీ) చంద్రబాబుకు చికిత్స అందిస్తున్నారని ప్రెస్ మీట్ లో వెల్లడించారు.

**జైల్లో చంద్రబాబుకు టవర్ ఏసీ - ఏసీబీ కోర్టు**

టీడీపీ అధినేత చంద్రబాబుకు ఆరోగ్య రీత్యా చల్లని వాతావరణం అవసరమని వైద్యులు సిఫారసు చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఏసీబీ కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబును ఉంచిన బ్యారక్ లో టవర్ ఏసీ ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. వైద్యుల సూచనలకు అనుగుణంగా బ్యారక్ లో చల్లదనం ఉండేలా చర్యలు తీసుకోవాలని జైలు అధికారులను ఆదేశించింది.

# అమరావతి కేసు రీఓపెన్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** అమరావతి అసైన్డ్ భూమల వ్యవహారంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ కేసులో కొత్త ట్విస్ట్ తెర మీదకు వచ్చింది. ఈ కేసును తిరిగి ఓపెన్ చేసేందుకు అనుమతి ఇవ్వాలని సీఐడీ తాజాగా కోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. విచారణ ముగిసిందని భావిస్తున్న వేళ మాజీ మంత్రి నారాయణ మరదలు కృష్ణప్రియ ఇచ్చిన ఆధారాలు ఇప్పుడు సీఐడీకి అస్త్రంగా మారాయి. దీంతో, ఈ వ్యవహారం ఇప్పుడు టీడీపీ నేతల్లో కొత్త టెన్షన్ కు కారణమవుతోంది. అమరావతి అసైన్డ్ భూముల కేసులో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. అసైన్డ్ భూముల కేసులో సీఐడీ సరికొత్త ఆధారాలు సేకరించింది. 2021 లో మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే అమరావతిలో అసైన్డ్ భూముల వ్యవహారంలో అవినీతి జరిగిందంటూ సీఐడీకి ఫిర్యాదు చేసారు. దీని పైన సీఐడీ విచారణ చేసింది. అసైన్డ్ భూముల కొనుగోలులో నిబంధనలకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాజీ మంత్రి నారాయణ ఇతరులు వ్యవహరించారనే అభియోగాలు నమోదయ్యాయి. వీటి పైన సీఐడీ విచారణలో పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసు విచారణ జరగకుండా మార్చి 19న హైకోర్టు స్టే ఆదేశాలు ఇచ్చింది. ఆ తరువాత కేసును కొట్టేయాలంటూ నారాయణ సైతం క్వాష్ పిటిషన్ దాఖలు చేసారు.క్వాష్ పిటిషన్‌పై విచారణ తర్వాత అక్టోబర్ 16కు తీర్పు వాయిదా వేస్తూ కోర్టు నిర్ణయించింది. అయితే, ఈ వ్యవహారంలో నారాయణకు సంబంధించి ఆధారాలు సీఐడీకి చేరినట్లు తెలుస్తోంది. నారాయణ మరదలు ఈ వ్యవహారానికి సంబంధించి ఆడియో వీడియోలు సమర్పించినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో, సీఐడీ ఈ కేసును తిరిగి విచారణకు వీలుగా రీ ఓపెన్ చేసేందుకు పిటీషన్ దాఖలు చేసింది. కోర్టు అనుమతితో ఈ వ్యవహారంలో తిరిగి విచారణకు సీఐడీ సిద్ధమవుతోంది. తిరిగి మాజీ మంత్రి నారాయణను విచారించే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ వ్యవహారంలో నారాయణ కు సీఐడీ 41నోటీసులు ఇచ్చింది. నారాయణ కోర్టును ఆశ్రయించారు. ఇక, ఇప్పుడు తిరిగి అసైన్డ్ భూముల వ్యవహారం తెర మీదకు రావటంతో..ఈ కేసులో ఎటువంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనేది చూడాలి.

# మ్యానిఫెస్టోతో మ్యాజిక్ చేయనున్న కేసీఆర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రైతులు, వ్యవసాయాన్ని బలోపేతం చేసేలా బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ప్రకటించారు. మేనిఫెస్టోలో రైతులకే పెద్ద పీట వేస్తామని, మహిళల బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.

బలహీన వర్గాలు, మైనార్టీలపై దృష్టిపెడతామని, ఆసరా పెన్షన్లు, బీడీ కార్మికులు, డయాలసిస్ రోగులు, ఒంటరి మహిళలకు లబ్ధి చేకూర్చే పథకాలు ఉంటాయని వివరించారు. ఇతర పార్టీల హామీలపైనా కేటీఆర్ స్పందించారు. నెత్తి వాడిది కాదు, కత్తి వాడిది కాదు అన్నట్టు ఎటుపడితే అటు గోకుతున్నారని, ఎటుపడితే అటు గీకుతున్నారని ఎద్దేవా చేశారు. తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని కేటీఆర్ తెలిపారు. ప్రతి సూచీలో, నీతిఆయోగ్ వంటి జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలు విడుదల చేసే ర్యాంకుల్లో తెలంగాణ అగ్రశ్రేణి రాష్ట్రంగా, ప్రగతిశీల రాష్ట్రంగా ప్రత్యేకతను చాటుకుంటున్నదని వెల్లడించారు. వైద్యం, విద్య, వ్యవసాయం, పరిశ్రమలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పట్టణ, గ్రామీణ అభివృద్ధి.. ఇలా ఏ రంగాన్ని చూసినా అభివృద్ధే కనిపిస్తున్నదని అన్నారు. తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్ ఆర్బీఐ చెప్పిందన్నారు. తెలంగాణ కాకుండా మిగతా రాష్ట్రాల్లో కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్నాయన్న కేటీఆర్ ఒక్క చోటైనా బాగు చేశారా? ప్రశ్నించారు. దేశంలో రైతులకు మేలు చేసే రాష్ట్రం ఏదన్నా ఉన్నదంటే అది తెలంగాణ మాత్రమేనని అన్నారు.

## ప్రకటించే కొత్త పథకాలు ఇవేనా?

ఆసారి సబ్బండ వర్గాలను ఆకట్టుకునేలా మేనిఫెస్టో రూపొందించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. మేనిఫెస్టోలో కొత్త పథకాలతో పాటు ప్రస్తుతం ఉన్న పథకాలకు మరింత ప్రయోజనం చేకూరేలా ప్రకటన ఉంటుందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. అందులో రైతులకు ఉచితంగా ఎరువులు అందించడం, నిరుద్యోగ భృతి, ఆసరా పింఛన్ల పెంపుదల, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పెంపుదల తదితర అనేక పథకాలు ఉన్నట్లు తెలిసింది.

రైతుబంధు తరహాలో రెండు వ్యవసాయ సీజన్లలో రైతులకు ఉచితంగా ఎరువులు (యూరియా, డీఏపీ, ఎన్‌పీకే)లను ప్రకటించాలని సీఎం భావిస్తున్నట్లు తెలిసింది. రూ. లక్ష వరకు వ్యవసాయ రుణాల మాఫీ ఈసారి కూడా ప్రకటించనున్నట్లు సమాచారం. అన్ని రకాల ఆసరా పెన్షన్ మొత్తాలను రూ1,000 పెంచాలని కూడా సీఎం యోచిస్తున్నట్లు తెలిసింది. ఇక కర్ణాటక తరహాలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థినులకు సైకిళ్లు, శానిటరీ న్యాప్‌కిన్లు ఉచితంగా పంపిణీ చేసే పథకాలను మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు తెలిసింది. నేడు సీఎం కేసీఆర్ ఈ మేనిఫెస్టో విడుదల చేయనుండగా ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## భగవంత్ కేసరికి
# సెన్సార్ పూర్తి

### బాలయ్య ఫ్యాన్స్‌కు ఇక పూనకమేనంటూ హల్‌చల్




మరో ఐదు రోజుల్లో ఈ పాటికి నేలకొండ భగవంత్ కేసరి అరాచకం గురించి మాట్లాడుకుంటాం. ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్‌లు సినిమాపై ఓ రేంజ్‌లో అంచనాలు నెలకొల్పాయి. ముందు నుంచి అనీల్ రావిపూడి దర్శకుడు కాబట్టి విజిల్స్ వేయించే డైలాగ్స్, గూస్‌బంప్స్ తెప్పించే సీన్లు గట్రా ఉండవేమో అని అందరిలో చిన్న డౌట్ ఉండేది. కానీ టీజర్, ట్రైలర్‌లు రిలీజయ్యాక.. అసలు సిసలైన బాలయ్య మాస్‌ను ఈ సినిమాలో చూడబోతున్నాం అని ఓ క్లారిటీ వచ్చేసింది. బీ, సీ సెంటర్‌ల ఆడియెన్స్ ఏవేవి కోరుకుంటో అవి ఈ సినిమాలో పుష్కలంగా ఉండబోతున్నట్లు స్పష్టం అయింది. మరీ ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ ను సైతం రప్పించే కంటెంట్ ఈ సినిమాలో ఉందని అనీల్ హింట్ ఇచ్చేశాడు. తాజాగా ఈ సినిమా సెన్సార్‌ను పూర్తి చేసుకుంది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చారు. అంతేకాకుండా సినిమా చూసిన తర్వాత సెన్సార్ వాళ్లు సినిమా బాగుందని టీమ్‌ను అప్రిషియేట్ చేసిందట. ఈ సినిమాలో ఇంటర్వెల్ సీన్ అరాచకమట. మరీ ముఖ్యంగా బాలయ్య స్క్రీన్ ప్రజెన్స్‌కు థమన్ పూనకాలు తెచ్చే రేంజ్‌లో మ్యూజిక్ ఇచ్చాడట ఇంటర్వెల్ సీన్‌కు సీట్‌లలో ఒక్కరు కూడా కూర్చోరని.. థియేటర్‌లు దద్దరిల్లిపోతాయని సెన్సార్ టాక్. ఇక ఈ సినిమాలో బాలయ్య విశ్వరూపం చూస్తామట. ఇక ఈ సెన్సార్ రిపోర్ట్‌తో సినిమాపై అంచనాలు ఓ రేంజ్‌లో పెరిగాయి. ఇక ఈ సినిమా బిజినెస్ ఓ రేంజ్‌లో జరుగుతుందని ఇన్‌సైడ్ టాక్. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాకు సుమారుగా రూ.60 కోట్ల రేంజ్‌లో బిజినెస్ జరుగుతుందని తెలుస్తుంది. ఇక రెస్ట్ ఆఫ్ ఇండియా, ఓవర్సీస్ కలుపుకుంటే మరో రూ. 20 కోట్లు ఈజీగా బిజినెస్ జరుగుతుందట. మొత్తంగా చూసుకుంటే బాలయ్య కెరీర్‌లోనే అత్యధికంగా రూ.80 కోట్ల రేంజ్‌లో బిజినెస్ జరుపుకుంటుందట. ఇది బాలయ్య కెరీర్‌లో ఆల్‌టైమ్ రికార్డు. పోటీగా లియో, టైగర్ నాగేశ్వరరావు వంటి సినిమాలున్నా ఈ రేంజ్‌లో బాలయ్య సినిమాకు బిజినెస్ జరుగుతుందంటే మాములు విషయం కాదు.

అనీల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో బాలయ్యకు జోడీగా కాజల్ అగర్వాల్ నటిస్తుంది. శ్రీలీల కీలక పాత్ర చేస్తుంది. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను ÷న్ స్క్రీన్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్నాడు.

## నయన్
# ఫోటో షూట్

### – మ్యాగజైన్ కోసం గ్లామర్ ఆరబోత



దక్షిణాదిలోని కథానాయికల్లో అగ్రహీరోయిన్‌గా రాణిస్తున్న నయనతార తాజాగా ఓ మ్యాగ్‌జైన్ కోసం గ్లామర్ ఫోటో షూట్ నిర్వహించారు. ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల నయనతార తమిళంలో నటించిన 'ఇరైవన్', బాలీవుడ్‌లో 'జవాన్' చిత్రాలు మంచి విజయం సాధించిన విషయం తెలిసిందే. మరీ ముఖ్యంగా 'జవాన్' కలెక్షన్లు బాలీవుడ్‌లో పాత రికార్డులను తిరగరాశాయి. ప్రస్తుతం ఆమె 'టెస్ట్' అనే మూవీతో తన 75వ చిత్రంలో నటిస్తున్నారు. ఇదిలావుండగా నయనతార తన సినీ కెరీర్ ఆరంభంలో 'బిల్లా' వంటి చిత్రాల్లో ఫుల్ ఎక్స్‌పోజింగ్ చేస్తూ నటించారు. ఆ తర్వాత ఆమె ఎక్స్‌పోజింగ్‌కు దూరంగా ఉంటున్నారు. లేడీ ఓరియంటెడ్ చిత్రాలకు ప్రాధాన్యం ఇస్తూ.. తన ఇమేజ్‌ను పెంచుకుంటూ వచ్చారు. ఎవరైనా హీరో సరసన నటించినప్పటికీ.. హుందా అయిన పాత్రలనే ఆమె చేస్తోంది. కానీ ఇప్పుడు ఆమె మనసు మార్చుకుందనేలా కోలీవుడ్ ప్రేక్షకులు కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆమెకు బాలీవుడ్‌లో స్థిరపడాలనే ఆశ ఉందనే విధంగా కోలీవుడ్ మీడియా సైతం వార్తలు రాస్తుండటం విశేషం. 'జవాన్' బ్లాక్‌బస్టర్ హిట్‌తో బాలీవుడ్‌లో స్థిరపడేందుకు నయనతార ప్రయత్నాలు మొదలెట్టిందని.. అందుకే మళ్లీ ఎక్స్‌పోజింగ్ వైపు మొగ్గు చూపుతుందనే కామెంట్స్ నయనతారపై వినిపిస్తున్నాయి. ఆమెపై ఇలాంటి వార్తలు రావడానికి కారణం.. తాజాగా బాలీవుడ్‌కి చెందిన ఓ మ్యాగ్‌జైన్ కవర్ పేజీ కోసం నిర్వహించిన ఫోటోషూటే. ఈ ఫోటోషూట్‌లో ఆమె గ్లామర్‌ని ఒలకబోసింది. బాలీవుడ్ ప్రేక్షకులను ఆకర్షించాలనే ఇలా నయనతార ఎక్స్‌పోజింగ్‌కు దిగిందనేలా.. ఈ ఫోటోలను షేర్ చేస్తూ నెటిజన్లు కూడా కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం నయనతారకు చెందిన ఈ ఫోటోలు టాక్ ఆఫ్ ద సోషల్ మీడియాగా మారాయి. మరి నిజంగా ఆమె బాలీవుడ్‌లో స్థిరపడేందుకే ఇలా చేసి ఉంటుందా? అనే విషయం మాత్రం తెలియాల్సి ఉంది.

## కెసిఆర్ పేరుతో
# సినిమా

కేసీఆర్' పేరుతో ఇప్పుడొక సినిమా రాబోతోంది. గ్రీన్ టీ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో విభూది క్రియేషన్స్ పతాకంపై 'జబర్దస్త్' షో తో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న రాకింగ్ రాకేష్ ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. 'గరుడవేగ' వంటి ఎన్నో చిత్రాలకు డీవోపీగా పని చేసిన అంజి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర టైటిల్ లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. తెలంగాణ ప్రాంతం బంజారా తాండ



నేపధ్యంలో రూపొందుతున్న ఈ చిత్రానికి 'కేసీఆర్' అంటే..కేశవ్ చంద్ర రమావత్ అనే పవర్ ఫుల్ టైటిల్ లాక్ చేశారు. తెలంగాణ మంత్రి మల్లారెడ్డి చేతులు మీదగా మల్లారెడ్డి యూనివర్సిటీలో 50 అడుగుల కటౌట్‌తో 50,000 మంది స్టూడెంట్స్ సమక్షంలో టైటిల్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణతో పాటు చిత్ర బృందం హాజరయ్యారు.

## టైగర్ ట్రైలర్‌కు
# భారీ స్పందన




టాలీవుడ్ మాస్ మహారాజ రవితేజ తాజాగా నటిస్తున్న పాన్ ఇండియా సినిమా టైగర్ నాగేశ్వర రావు. 1970లో స్టూవర్ట్‌పురంలో పాపులర్ దొంగగా చలామణిలో ఉన్న టైగర్ నాగేశ్వర్ రావు జీవిత కథ ఆధారంగా ఈ మూవీ తెరకెక్కుతోంది. వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ అక్టోబర్ 20న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుండగా..




రీసెంట్‌గా విడుదల చేసిన ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీ నుంచి బధిరుల కోసం సైన్ లాంగ్వేజ్ టైగర్ నాగేశ్వర రావు స్పెషల్ ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా బధిరుల కోసం ఈ మూవీని ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో 65 స్క్రీన్స్‌లో విడుదల చేస్తునట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇక ఇలాంటి ఫీట్ చేసిన తొలి తెలుగు సినిమాగా అత్యంత అరుదైన రికార్డును టైగర్ నాగేశ్వర రావు ఖాతాలో వేసుకుంది. ఇక టైగర్ నాగేశ్వర రావు ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో కూడా అక్టోబర్ 20న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్నట్లు మేకర్స్ తెలిపారు.

## రజనీ కోసం
## లోకేశ్ కొత్త ప్రయోగం



'ఖైదీ', 'మాస్టర్', 'విక్రమ్' చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు లోకేశ్ కనగరాజ్ . కోలీవుడ్‌తోపాటు టాలీవుడ్‌లోనూ క్రేజ్ సంపాదించుకున్న ఈ డైరెక్టర్ ప్రస్తుతం విజయ్ హీరోగా 'లియో' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. లియో తర్వాత సూపర్ స్టార్ రజనీకాంత్ తో ఓ సినిమా చేయబోతున్నారు లోకేష్. ఈ సినిమా గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు చెప్పారు లోకేష్.లోకేష్ కనకరాజ్ తన ప్రతి సినిమా కథకి ముడి పెడుతూ 'లోకేష్ సినిమాటిక్ యూనివర్స్' క్రియేట్ చేసిన సంగతి తెలిసింది. రజనీకాంత్‌తో చేయబోయే చిత్రం మాత్రం ఇందులో భాగంగా వుండదు. ఈ సినిమా కోసం చాలా కొత్త ప్రయోగం చేస్తున్నారట లోకేష్. ఆ ప్రయోగం తనకి కూడా కొత్తదేనని, ఇలాంటి ఫార్మెట్ లో ఇండియన్ సినిమాలో ఇప్పటివరకూ ఏదీ రాలేదని, తన గత సినిమాలకి, రజనీకాంత్ సినిమాలకి .. ఇది పూర్తిగా కొత్తగా వుండే సినిమాని, ఈ ప్రయోగం ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందో, ప్రేక్షకులు ఎలా తీసుకుంటారో అనే ఆసక్తి తనలో వుందని చెప్పుకొచ్చారు లోకేష్. లియో విడుదలైన వారం రోజుల తర్వాత రజనీ సినిమా ప్రీప్రొడక్షన్ మొదలౌతుంది.

## క్రైమ్..కామెడీతో
# కీడా కోలా మూవీ




పెళ్లి చూపులు, ఈ నగరానికి ఏమైంది వంటి బంపర్ హిట్ల తర్వాత తరుణ్ భాస్కర్ దర్శకత్వంతో వస్తున్న తాజా చిత్రం 'కీడా కోలా'.. తరుణ్ భాస్కర్, బ్రహ్మనందం, చైతన్య రావు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సరికొత్త క్రైమ్ కామెడీ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ మూవీ దగ్గుబాటి రానా సమర్పణలో నవంబర్ 03న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్ విడుదల కాగా ప్రేక్షకుల నుంచి విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇదిలా ఉంటే ఈ సినిమా విడుదల దగ్గర పడుతుండటంతో చిత్రబృందం ప్రమోషన్స్ మొదలు పెట్టింది. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా 'కీడా కోలా' టీమ్ యూనిట్ వరంగల్ (చిజీసజీనిణజీ) వస్తున్నట్లు ప్రకటించింది. హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఆడిటోరియంలో సాయంత్రం 6:30 గంటలకు కీడా కోలా టీం ఈవెంట్ ఉందని వరంగల్ వచ్చేయండి అంటూ మేకర్స్ ట్విట్టర్ లో రాసుకోచ్చారు. వీజీ సైన్మా సంస్థ ప్రొడ్యూస్ చేస్తున్న ఈ సినిమాలో బ్రహ్మనందం, రఘురామ్, రవీంద్ర విజయ్, చైతన్య రావు మదాడి తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తుండగా.. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నాడు.

# సమస్యల పరిష్కారంలో జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యం

- ఆబిట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన స్పందన శూన్యం
- సొంత డబ్బులతోనే మ్యాన్ హెూల్ ఏర్పాటు చేసుకున్న ఆలయ భక్తులు
- ప్రజల సమస్యలపై స్పందించని అధికారులపై వెంటనే చర్యలు కమిషనర్ తీసుకోవాలి





**సుల్తాన్ బజార్ (ప్రశ్న న్యూస్)** ప్రజలకు మౌళిక వసతులను సమకూర్చడంలో కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బడీచౌడీ పరిధిలోని కృపారాంబాగ్ వీధిలోని ప్రజలు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేసారు. కృపారాంబాగ్ లోని ఆత్యంత మహిమాన్విత ధనలక్ష్మీ మైసమ్మ అమ్మవారి దేవస్థానంలో దసరా నవరాత్రుల ఉత్సవాలలో ప్రముఖులు కుటుంబ సమేతంగా పాల్గొంటుంటారు. అయితే దేవస్థానం ముందు నుండి ఉన్న డ్రైనేజీలో పూడక చేరడంతో ఎక్కడికక్కడ మురుగు నీరు నిలిచి పోవడంలో ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా మారింది. దీంతో గత నెల రోజుల నుండి ఈ సమస్య పరిష్కారానికి స్థానిక కార్పోరేటర్, ఆబిడ్స్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లిన కనీస స్పందన లేకుండా పోయింది. దానితో పాటు కానీ వాసులు చెప్పులు అరిగేలా మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగినను ఏ ఒక్కరు స్పందించక పోవడంతో ప్రజా సమస్యలపై వారికి ఏ పాటి చిత్తశుద్ధి ఉందో అవగతమవుచుందని విచారం వ్యక్తం చేసారు. సాక్షాత్ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన ఎలాంటి స్పందన లేదంటే కమిషనర్ ఉండి కూడా వృధా తప్ప ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదంటున్నారు స్థానికులు. ముక్కు పిండి ట్యాక్సులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ద ప్రజల సమస్యల పరిష్కారంలో లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నేటి నుండి నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభమవుచున్న నేపద్యంలో భక్తులకు అసౌకర్య కలగకూడదనే ఉద్యేశ్యంతో ఆలయ పూజారి, గల్లీ ప్రజలు, కలిసి తమ సొంత డబ్బుతో డ్రైనేజీలో చేరిన పూడికను తొలగించి డ్రైనేజీ మ్యాన్ హెూల్స్ లను రిపేరు చేయించుకున్నారు. ఈ నేపద్యంలో పలువురు గల్లీ ప్రజలు జీఎచ్ఎంసీ అధికారుల తీరు, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. తమ సమస్యలను తామే పరిష్కరించుకుంటున్న నేపద్యంలో తమ వినతులను పెడచెవిన పెట్టిన జీఎచ్ఎంసీ అధికారులతో తమకు వరిగేదేముందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నిర్లక్ష్యపు అధికారులపై జిహెచ్ఎంసి కమిషనర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

# దేశంలోనే అతిచిన్న పోలింగ్ స్టేషన్

## - కేవలం ఐదురుగు ఓటర్లు మాత్రమే



**ఛత్తీస్‌గఢ్ (ప్రశ్న న్యూస్)** ఈ దేశంలోనే అతి చిన్న పోలింగ్ స్టేషన్ ఛత్తీస్‌గఢ్‌లో ఉంది. భరత్‌పూర్ సన్వాట్‌లో ఉన్న షెరదాండ్ గ్రామంలో కేవలం ఐదుగురు ఓటర్లు మాత్రమే ఉన్నారు. కొరియా జిల్లా సోన్హట్ బ్లాక్ చంద్ర గ్రామ పంచాయతీకి సమీపంలో ఈ షెరదాండ్ గ్రామం ఉంటుంది. దట్టమైన అడవుల్లో ఉండే ఈ షెరదాండ్ గ్రామంలో కేవలం 3 ఇళ్లు మాత్రమే ఉన్నాయి. 15 ఏళ్ల క్రితం అంటే 2008 లో ఇద్దరు ఓటర్ల కోసం ఈ షెరదాండ్ గ్రామంలోని ఒక గుడిసెలో తొలిసారి పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అక్కడ ఉన్న మూడు ఇళ్లలో 60 ఏళ్ల మహిపాల్ రామ్ అనే వ్యక్తి ఒంటరిగా జీవిస్తున్నాడు. ఇక రెండో ఇంట్లో రామ్ ప్రసాద్ చెర్వా అనే వ్యక్తి తన భార్య సింగారో, నలుగురు పిల్లలు ఉంటున్నారు. మూడో ఇంట్లో ద్రసు రాము అనే వ్యక్తి తన భార్య సుమిత్ర, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. మొత్తం మూడు ఇళ్లలో కలిసి ఐదుగురు ఓటర్లు మాత్రమే ఉన్నారు. ఆ ఐదుగురిలో ముగ్గురు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన 148 వ పోలింగ్ స్టేషన్ ఈ షెరదాండ్ గ్రామానికి సంబంధించినదే. 2008 నుంచి ఒక గుడిసెలో ఓటింగ్ నిర్వహిస్తుండగా ప్రస్తుతం బిల్డింగ్ నిర్మించారు. మరో వైపు అదే అసెంబ్లీ నియోజకవర్గంలోని కాంటోలో 12 మంది ఓటర్లు, రేవలలో 23 ఓటర్లు ఉన్నారు. ఛత్తీస్‌గఢ్ శాసనసభకు రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి దశ పోలింగ్ నవంబర్ 7 వ తేదీన జరగనుండగా నవంబర్ 17 వ తేదీన రెండో దశ ఓటింగ్ నిర్వహించనున్నారు. ఇక ఐదుగురు ఓటర్లు ఉన్న షెరదాండ్ గ్రామంలో తొలి విడతలో నవంబర్ 7 వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఇక ఐదు రాష్ట్రాల ఎన్నికల పోలింగ్ పూర్తయిన తర్వాత డిసెంబర్ 3 వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి.

# ప్రవళిక సూసైడ్ చేసుకోవడం దారుణం

- విద్యార్థులు, రైతులు ఆత్మహత్య చేసుకున్న స్పందించని సిఎం
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



**హైదరాబాద్:** చిక్కడపల్లిలో ప్రవళిక అనే యువతి ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ స్పందించారు. ప్రవళిక సూసైడ్ చేసుకోవడం దారుణమన్నారు. ప్రవళిక తల్లిదండ్రులకు ఫోన్ చేసి పరీక్షలు పోస్ట్ పోన్ అవుతున్నాయని.., మీరు నాకోసం ఎంతో కష్టపడ్డారని వాళ్ళ అమ్మ నాన్న తో ఫోన్ లో బాధపడిందని అన్నారు. ఆమె మృతికి నిరసనగా యువత మొత్తం వచ్చారని బండి సంజయ్ తెలిపారు. లక్ష్మణ్, భానుప్రకాష్ వాస్తవాలను తెలుసుకుందామని వెళ్తే.. వారిపై పోలీసులు లాఠీ చార్జీ చేశారన్నారు. విద్యార్థులు, రైతులు ఆత్మహత్య చేసుకున్న ముఖ్యమంత్రి స్పందించడని బండి సంజయ్ అన్నారు. ఇంకా మరోసారి అవకాశం ఇవ్వాలని అడుగుతున్నాడని బండి సంజయ్ అన్నారు. కుటుంబంలో మనోధైర్యం నింపకుండా లవ్ ఫెయిల్యూర్ అని చెబుతున్నాడని కేసీఆర్ పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల తప్పుడు ప్రకటనల వల్ల ఆ కుటుంబం కుమిలిపోతోందని తెలిపారు. ఇప్పుడు కేసీఆర్ ఆమె మరణం లవ్ ఫెయిల్ వల్ల చనిపోయిందని అబద్ధపు లేఖలు సృష్టించేందుకు కూడా కేసీఆర్ వెనుకాడరని పేర్కొన్నారు. నిరుద్యోగులకు అండగా తాముంటామని బండి సంజయ్ అన్నారు. కోచింగ్ సెంటర్లు మొత్తం బంద్ చేసి మీ గ్రామాలకు వెళ్ళండని నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో 50 రోజులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడండని.. కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను వివరించి బీజేపీకి ఓటు వేసేలా చూడండని అన్నారు. నిరుద్యోగులకు తాను నియామక పత్రాలు అందజేస్తానని బండి సంజయ్ అన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు తలుచుకుంటే ప్రభుత్వం కూల్చడం పెద్ద మ్యాటర్ కాదని తెలిపారు. 50 రోజులు కొట్లాడండి.. బీజేపీకి అండగా నిలవండని బండి సంజయ్ పేర్కొన్నారు. నవంబర్ 30 కేసీఆర్ కు డెడ్ లైన్ కావాలని బండి సంజయ్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో వేయాలని తెలిపారు. కల్వకుంట్ల రాజ్యాంగం కావాలా.. అంబేద్కర్ రాజ్యాంగం కావాలా అని అన్నారు. కాంగ్రెస్, బీఆరెస్ ఒక్కటేనని విమర్శించారు. 3ంౌ6.. బీఆరెస్ ఇంటికి పోవడం ఫిక్స్ అని కామెంట్ చేశారు. కారు షెడ్డుకు పోయింది.. సారు ఫామ్ హౌజ్ కు.. 16 ఎక్కడ పోయిందో వారికే తెలియాలని బండి సంజయ్ అన్నారు.

# కబ్జాదారుడి నుండి నా ఫ్లాట్ నాకు ఇప్పించి న్యాయం చేయండి

- మాజీ వార్డు సభ్యులు సాయిని అమృతం
- ఫ్లాట్ కబ్జాదారుడు పాశం మల్లేష్ పై పిడి యాక్ట్ పెట్టాలి
- బోడుప్పల్ మల్లన్న గుడి నుండి మాణిక్చంద్ పోయే దారిలో నా ఫ్లాట్ నాకు ఇప్పించి న్యాయం చేయండి
- అరాచకం అక్రమాలకు పాల్పడుతున్న పాశం మల్లేష్ ని కఠినంగా శిక్షించాలి





**మేడిపల్లి(ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ,ప్రైవేట్ భూములకు పట్టాలు సృష్టించి విక్రయాలు చేస్తున్న పాశం మల్లేష్ పై పిడి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయాలని మాజీ వార్డు సభ్యులు సాయిని అమృతం డిమాండ్ చేశారు. శనివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బోడుప్పల్ సర్వే నెంబర్ 63/38లో మా అన్న,చెల్లెలకు 250 గజాల స్థలం ఉందని తెలిపారు. తనకు తెలియకుండా పాశం మల్లేష్ అనే వ్యక్తి ఫోర్జరీ పత్రాలతో ఫ్లాట్ కబ్జాకు ప్రయత్నిస్తున్నాడని గతంలో మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. సర్వే నెంబర్ 63/1లో కుటుంబ సభ్యుల పేరిట బినామీల పేరిట పట్టాలు సృష్టించి ప్రభుత్వ భూమిని విక్రయాలు జరిపారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై మేడిపల్లి తహసీల్దార్ పోలీసులకు కేసు నమోదు చేయాలని వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇలా నిరుపేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి వ్యకులను ఉపేక్షవద్దని వెంటనే కేసు నమోదు చేయ్యాలన్నారు. లేనిచో ఉన్నతాధికారుకు ఫిర్యాదు చేస్తామన్నారు.

# ప్రవళిక మృతిపై సర్వత్రా విమర్శలు

- ప్రభుత్వ తీరుకు విపక్షాల ఆందోళన
- నివేదిక ఇవ్వాలని గవర్నర్ ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** హైదరాబాద్‌లో గ్రూప్ 2 కోసం ప్రిపేర్ అవుతున్న ప్రవళిక ఆత్మహత్య రాజకీయ మలుపు తీసుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికల వేళ యువతి మరణంపై రాజకీయ పార్టీలు ఘాటుగా స్పందిస్తున్నాయి. అటు నిరుద్యోగుల్లోనూ ఆగ్రహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రవళిక ఆత్మహత్యపై నివేదిక ఇవ్వాలని గవర్నర్ తమిళసై ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఓ ప్రైవేటు హస్టల్‌లో ఉంటూ పోటీ పరీక్షలకు సిద్దమవుతున్న ప్రవళిక శుక్రవారం సాయంత్రం ఆత్మహత్య చేసుకుంది. ప్రవళికది వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం బిక్కాజి పల్లి. డిగ్రీ పూర్తి చేసిన ప్రవళిక రెండు సంవత్సరాలుగా హైదరాబాద్‌లోని ఉంటూ కోచింగ్ తీసుకుంటోంది. గ్రూప్2 పరీక్షలు వాయిదా పడడంతో మనస్తాపానికి గురైన ప్రవళిక హాస్టల్ రూంలో సూసైడ్ చేసుకున్నట్టు స్నేహితులు, బంధువులు చెబుతున్నారు. ఆమె పేరు మీద సూసైడ్ నోట్ కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. రాత్రి హైడ్రామా మధ్య ప్రవళిక మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. రాత్రికి రాత్రే పోస్టుమార్టం పూర్తి చేశారు. వెంటనే స్వగ్రామానికి ప్రవళిక డెడ్‌బాడీని తీసుకొచ్చారు. పోలీస్ బందోబస్తు మధ్య స్వగ్రామం బిక్కాజిపల్లికి మృతదేహం చేరుకుంది. ప్రవళిక మృతదేహం గ్రామానికి చేరుకోవడంతో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఇది ప్రభుత్వ హత్యగా విపక్షాలు ఆరోపిస్తున్నాయి.

ప్రవళిక ఆత్మహత్య విషయం తెలుసుకున్న బీజేపీ, కాంగ్రెస్ లీడర్లు రాత్రి అశోక్‌నగర్ చేరుకున్నారు. బీజేపీ సీనియర్ నేత లక్ష్మణ్‌సహా ఇతరులు ధర్నాకు దిగారు. ప్రభుత్వం ఆ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రవళిక మృత దేహం తరలింపును అడ్డుకుంటూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు మెరుపు ధర్నాకు దిగారు. అశోక్ నగర్ లో ఆత్మహత్య చేసుకున్న ఆడబిడ్డ ప్రవల్లిక తరపున న్యాయం కావాలని వేల గొంతులు నినదిస్తున్నా, కేసీఆర్ చెవికి వినబడటం లేదు. పెద్దమనిషి పాలనలో మనుషుల ప్రాణాలకు విలువ లేదు. రాక్షస పాలనలో హత్యలు, ఆత్మహత్యలు, అత్యాచారాలు తప్ప యువతకు భవిత లేదు.గ్రూప్-2 అభ్యర్థిని ప్రవళిక ఆత్మహత్యపై గవర్నర్ తమిళిసై దిగ్భ్రాంత్రి వ్యక్తం చేశారు. ప్రవళిక మృతిపై 48 గంటల్లోగా నివేదిక ఇవ్వాలని సీఎస్ శాంతికుమారిని ఆదేశించారు. నిరుద్యోగ యువతి, యువకులు అధైర్య పడొద్దని గవర్నర్ కోరారు. అశోక్‌నగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటూ ప్రవళిక పోటీ పరీక్షలకు సిద్ధపడుతోంది. శుక్రవారం ఫ్యాన్‌కు ఉరివేసుకుని ప్రాణాలు తీసుకుంది. ప్రవళిక ఆత్మహత్య తర్వాత పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ఈసారి తెలంగాణ కాంగ్రెస్ దేనా.?

- అధికార పార్టీలో ఇప్పుడిదే హాట్ టాపిక్
- ఓటమి దిశగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు
- రెండు దశాబ్దాల పాలనపై ప్రజల విముఖత
- అధికార పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు చెప్పేది ఎక్కువ, చేసేది శూన్యం

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు పూర్తిగా వేడెక్కాయి ఒక్కసారిగా పార్టీలన్నీ అధికారం పై దృష్టి పెట్టాయి. అధికార పార్టీ బీఆర్ఎస్ కు ఈసారి చాలా కష్టంగానే ఉంది పరిస్థితి. అధికార బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేది అనుమానంగానే ఉంది. క్షేత్రస్థాయిలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ బలం పెంచుకుంది. గతానికంటే భిన్నంగా తాము అధికారంలోకి వస్తే ఏం చేస్తామో స్పష్టంగా చెబుతోంది. దీనివల్ల అధికార పార్టీ గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయింది. మరి మీరు పని చేస్తున్న జిల్లాలో ఎలా ఉంది.? అక్కడి ప్రజలు ఏమనుకుంటున్నారు.? ప్రభుత్వ పథకాలు వారందరికీ అందాయా.? స్థానికంగా ఉన్న గులాబీ పార్టీ నాయకులు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారా.? అటువంటి విషయాలు మీ దృష్టికి వస్తే ఎటువంటి చర్యలు తీసుకున్నారు.? ఇవీ ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న ఐఏఎస్ వర్గాల్లో జరుగుతున్న చర్చలు. ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయడంతో తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన భారత రాష్ట్ర సమితి ఈసారి కూడా అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధించాలని తపిస్తోంది. ఇందులో భాగంగానే ముందుగానే అభ్యర్థులను ప్రకటించింది. రేపో, మాపో అభ్యర్థులకు బీ ఫామ్స్ అందజేయనుంది. అయితే క్షేత్రస్థాయిలో అధికార పార్టీ నాయకులు ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థులను మార్చాలని సొంత పార్టీ నాయకులు చాలామంది డిమాండ్ చేస్తున్నారు.

అయితే దీనిపై ముఖ్యమంత్రి ఎటువంటి నిర్ణయం తీసుకుంటారా అనే విషయాన్ని పక్కన పెడితే ఈ చర్చ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న అధికారుల మధ్య కూడా జరుగుతుండటం విశేషం. ఎందుకంటే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొంతమంది ఉన్నతాధికారులు ప్రభుత్వ పెద్దలకు అత్యంత ఇష్టమైన వ్యక్తులుగా మారిపోయారు. ప్రభుత్వానికి సంబంధించిన కీలక శాఖలు వారి వద్ద ఉండిపోయాయి. వేలకోట్ల అభివృద్ధి పనులకు డబ్బులు మొత్తం వారి చేతుల మీదుగానే కేటాయింపులకు నోచుకున్నాయి. ఈ క్రమంలో ఆ అధికారులు గులాబీ రంగును మరింత దట్టంగా ఒంటికి పూసుకోవడం ఇక్కడ విశేషం. ఈ కోవలోకి చెందిన కొంతమంది అధికారులు తమ పదవులకు రాజీనామాలు చేసి గులాబీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ముఖ్యమంత్రి కెసిఆర్ నామినేటెడ్ పోస్టులు కేటాయించడంతో దర్జాగా అధికారాన్ని ఇన్ని రోజులు అనుభవించారు. ఇక గులాబీ పార్టీకి అత్యంత అనుకూలమైన అధికారులుగా ముద్రపడ్డవారు ప్రస్తుతం క్షేత్రస్థాయిలో పరిస్థితిని చూసి మదనపడుతున్నారు. ఒకవేళ భారత రాష్ట్ర సమితి అధికారంలోకి రాకుంటే తమ పరిస్థితి ఏమిటి అని వారు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ప్రగతి భవన్ కు అత్యంత దగ్గరగా ఉండే అధికారులు ఒక్కసారిగా నైరాశంలో కూరుకుపోయారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఆశాజనకంగా లేకపోవడంతో వారు ఒకింత టెన్షన్ పడుతున్నట్టు తెలుస్తోంది.

## కెసిఆర్ చరిష్మా తగ్గింది..

క్షేత్రస్థాయిలో ప్రతిపక్ష పార్టీ బలం పెంచుకుంది. ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాలకు చేరకపోవడంతో ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. ఇలాంటప్పుడు జాగ్రత్తగా ఉంటేనే మంచిది. అసలు అధికార పార్టీపై ప్రజల్లో ఎందుకింత ఆగ్రహం పెరిగింది.? దీనికి కారణాలు ఏమై ఉంటాయి.? ఇప్పటికిప్పుడు వీటిని నిరోధించేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలు అధికారుల మధ్య చర్చకు వస్తున్నట్లు తెలుస్తోంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588